మొదటి పేజి తరువాయి

## ధర్మస్థల ఫిర్యాదుదారు అరెస్టుపై స్పందించిన డీకే శివకుమార్

తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన పునరుద్ఘాటించారు. తప్పు ఎవరు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందేనని ఆయన స్పష్టం చేశారు. ధర్మస్థల అంశంపై ఆయన మాట్లాడుతూ, "కేసు విచారణపై నాకు మొదటి నుంచి నమ్మకం ఉంది. ఈ దర్యాప్తును మత పెద్దలు కూడా స్వాగతించారు. తప్పు చేసిన వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. తన వైఖరి ఎల్లప్పుడూ న్యాయానికి, మతానికి మద్దతుగానే ఉంటుందని, మతపరమైన విషయాల్లో రాజకీయాలు చేయడం తనకు ఇష్టంలేదని ఆయన తేల్చి చెప్పారు. ఈ సున్నితమైన విషయంలో తాను కేవలం న్యాయం జరగాలని మాత్రమే కోరుకుంటున్నానని డీకే శివకుమార్ వివరించారు. దర్యాప్తు సంస్థలు నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిజానిజాలు వెలికితీస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్ర స్థాయిలో విమర్శలు

గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, ఆదాయం తగ్గిపోయి అప్పులు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన ఆరోపించారు. అన్ని స్థాయిలలో అవినీతి పెరిగిపోవడమే ఈ దుస్థితికి కారణమని ఆయన ఆరోపించారు. కాగ్ లెక్కల ఆధారంగా రాష్ట్ర ఆర్థిక దుస్థితిని వివరిస్తూ, టీడీపీ కూటమి ప్రభుత్వం కేవలం 14 నెలల కాలంలోనే రూ.1,86,361 కోట్ల అప్పు చేసిందని జగన్ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన మొత్తం అప్పులో ఇది 56 శాతానికి సమానమని ఆయన పోల్చి చెప్పారు. ఎన్నికల ముందు రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతామని, అప్పులను తగ్గిస్తామని హామీ ఇచ్చిన టీడీపీ కూటమి, ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. అధికారం చేపట్టిన అనతికాలంలోనే ఇంత భారీగా అప్పులు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర ఆదాయ వృద్ధి రేటుపై కూడా జగన్ ఆందోళన వ్యక్తం చేశారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర సొంత రాబడుల (పన్ను, పన్నేతర) వృద్ధి కేవలం 3.08 శాతంగానే నమోదైందని తెలిపారు. దేశ జీడీపీ వృద్ధి 9.8 శాతంగా, కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతంగా ఉన్నప్పుడు, రాష్ట్ర ఆదాయ వృద్ధి ఇంత తక్కువగా ఉండటం ఆర్థిక మందగమనానికి సూచిక అని ఆయన అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ 12.02 శాతం వృద్ధి చెందుతోందని ప్రభుత్వం చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని ఈ లెక్కలు చెబుతున్నాయన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) మొదటి నాలుగు నెలల్లో కూడా పరిస్థితి ఏమాత్రం మెరుగుపడలేదని జగన్ విమర్శించారు. వినియోగానికి సూచికలైన జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు కూడా గత ఏడాదితో పోలిస్తే తగ్గాయని ఆయన వివరించారు. రాబడులు పడిపోవడం, అప్పులు ఖగోళ వేగంతో పెరగడం చూస్తుంటే, ప్రభుత్వం తన పాలనా విధానాలపై తీవ్రంగా పునరాలోచించుకోవాల్సిన అవసరం ఉందని జగన్ హితవు పలికారు.

## కాళేశ్వరంపై కమిషన్ నివేదిక ప్రకారం సీబీఐ విచారణ జరపాలన్న కిషన్ రెడ్డి

తమ పార్టీ సీట్లు ఎందుకు తగ్గాయని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రానికి యూరియా సరఫరా అంశంపై వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనతో ఫోన్‌లో మాట్లాడారని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అదనంగా 50 వేల మెట్రిక్ టన్నుల యూరియా కావాలని కోరారని, రాష్ట్రానికి రావాల్సిన వాటాను తప్పకుండా పంపిస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుతం సాంకేతిక కారణాల వల్ల రామగుండం ఫ్యాక్టరీలో యూరియా ఉత్పత్తి నిలిచిపోయిందని ఆయన వివరించారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై స్పందిస్తూ, ఈ విషయంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ దొందూ దొందేనని విమర్శించారు. బీజేపీలోకి ఎవరైనా రావాలనుకుంటే, తమ పదవులకు రాజీనామా చేసి రావాలని ఆయన స్పష్టం చేశారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసుతో తమ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని మరోసారి తేల్చి చెప్పారు. హైదరాబాద్ మెట్రో రైలు ప్రాజెక్టుపై మాట్లాడుతూ, మెట్రో ప్రస్తుతం నష్టాల్లో నడుస్తోందని, దీంతో కొత్త లైన్ల నిర్మాణానికి ఎల్ అండ్ డీ సంస్థ సుముఖంగా లేదని అన్నారు. అయితే, మెట్రో రెండో దశ విస్తరణకు కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు. బీహార్‌లో బీజేపీ తప్పకుండా అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీకి అవకాశమివ్వాలి

పారిశుద్ధ్యం, తాగునీరు, వీధి దీపాలు, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు ఎక్కడా ఉండకూడదని ఆదేశించారు. నియోజకవర్గంలోని 7 డివిజన్లలో ఇంఛార్జ్ ఉపాధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్‌లు ప్రభావవంతంగా పనిచేయాలని సూచించారు. డివిజన్లలో కార్యాలయాలు ప్రారంభించాలని అన్నారు. బూత్ వారీగా రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, పెండింగ్‌లో ఉన్న ఇతర ప్రభుత్వ పథకాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

## ట్రంప్ ఆంక్షలకు రియాక్షన్- అమెరికాకు పోస్టల్ సేవలను నిలిపివేసిన భారత్?

అది ఆగస్టు 29 నుంచే అమల్లోకి రానుంది. ఈ నేపథ్యంలోనే తపాలా శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. అయితే, 100 డాలర్ల వరకు విలువైన బహుమతి వస్తువులపై సుంకాల మినహాయింపు కొనసాగుతుందని పేర్కొన్నాయి. కాగా, ఆగస్టు 15న సీబీపీ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసినప్పటికీ క్వాలిఫైడ్ పార్టీలు గుర్తింపు ప్రక్రియ, అలాగే సుంక వసూలు, చెల్లింపు విధానంపై స్పష్టత ఇవ్వలేదు. దీంతో అమెరికాకు వెళ్లే విమానయాన సంస్థలు ఆగస్టు 25 తర్వాత పోస్టల్ పార్శిల్స్?ను తీసుకెళ్లేందుకు నిరాకరించాయి. ఈ నేపథ్యంలోనే తపాలా శాఖ ఆగస్టు 25 నుంచి అమెరికాకు వెళ్లే అన్ని రకాల పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు నిర్ణయించింది. అయితే, ఇప్పటికే పార్శిల్?లను బుక్? చేసుకొని ఉంటే ఆందోళ చెందాల్సిన అవసరం తపాలా శాఖ పేర్కొంది. ఇప్పుడు పంపలేని పార్శిల్?కు పోస్టేజ్ రీఫండ్ ఇస్తామని పేర్కొంది. ప్రస్తుత పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపింది. వీలైనంత త్వరగా పూర్తి సేవలను తిరిగి ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని అధికారిక ప్రకటనలో పేర్కొంది. ఇక రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించారు. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లుగా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు.

## ఇది సహజంగా ఏర్పడిన కొరత కాదు... కూటమి నేతలు సృష్టిస్తున్న కృత్రిమ సంక్షోభం: షర్మిల




రూ. 500కు అమ్ముతున్నారని, దీని వెనుక పెద్ద దందా నడుస్తోందని ఆరోపించారు. రాష్ట్రానికి ఇప్పటికే 6.34 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కోటా చేరినట్లు ప్రభుత్వం చెబుతోందని, మరి ఆ నిల్వలు ఏమయ్యాయని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రైతులకు అందాల్సిన యూరియాను అక్రమంగా గోదాములకు తరలించి, బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు అమ్ముకుంటున్నారని ఆమె దుయ్యబట్టారు. రైతులు తెల్లవారుజాము నుంచే కిలోమీటర్ల మేర క్యూలలో నిలబడినా ఎరువులు దొరకడం లేదని, రైతు సేవా కేంద్రాల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తున్నాయని షర్మిల తెలిపారు. వ్యవసాయ, విజిలెన్స్ శాఖలు ఈ అక్రమ రవాణాను ఎందుకు అడ్డుకోవడం లేదని నిలదీశారు. కూటమి ప్రభుత్వానిది సాగుకు పెద్దపీట వేయడం కాదని, రైతు మెడపై కత్తిపీట పెట్టడమేనని ఆమె ఘాటుగా విమర్శించారు. ఈ యూరియా సంక్షోభంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వెంటనే స్పందించి సమాధానం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. బ్లాక్ మార్కెట్ దందాను తక్షణమే అరికట్టి, ప్రైవేట్ వ్యాపారులపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని కోరారు. యూరియాను అక్రమంగా నిల్వ ఉంచిన వారిపై నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్‌కు అదనంగా అవసరమైన 1.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను వెంటనే సొసైటీల ద్వారా రైతులకు సరఫరా చేసి ఆదుకోవాలని ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# సూపర్ సిక్స్ సాధ్యం కాదన్నారు - చేసి చూపించాం

మొదటి పేజి తరువాయి

అక్టోబర్ 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తామని వెల్లడించారు. ఒక అనారోగ్య సమస్యతో కుటుంబమంతా ఇబ్బంది: గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారని, సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలూ చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రతిఒక్కరి ఆదాయం పెరిగి ఆరోగ్యంగా ఉండాలనేదే తన ఏకైక కోరిక అని తెలిపారు. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలన్న సీఎం, చెత్త నుంచి సంపద ఎలా సృష్టించాలో ఆలోచిస్తున్నామన్నారు. ఈ వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నామని వెల్లడించారు. ప్రజారోగ్యాన్ని వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. నీరు కలుషితమైతే అనేక అంటువ్యాధులు ప్రబలుతాయని, ఒక అనారోగ్య సమస్య వస్తే కుటుంబమంతా ఇబ్బంది పడుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి: కొన్ని వ్యాధులకైతే లక్షలు ఖర్చు చేయాల్సి ఉంటుందన్న సీఎం, ప్రతిఒక్కరూ ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నామని, పెద్దాపురంలో వంద పడకల ఆస్పత్రికి హామీ ఇస్తున్నానన్నారు. అన్ని రకాల వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం, సీ వీడ్‌తో ఆదాయం




పెంచేందుకు చర్యలు తీసుకున్నామని వెల్లడించారు. ఎవరిని అడిగినా సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటున్నారని అన్నారు. లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తామని, అనేకమంది పారిశ్రామికవేత్తలతో ఒప్పందాలు చేసుకున్నామని తెలిపారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా చూశాం: పోలవరాన్ని పూర్తి చేసి 2027లో జాతికి అంకితం చేస్తామని, రాజధాని అమరావతి రూపురేఖలు మారుస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటున్నామని, పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోందన్నారు. కేంద్రం అనేక ఆర్థిక సంస్కరణలు తీసుకువస్తోందని, ఒక్కో ఇటుక పేరుస్తూ, ఒక్కో మెట్టు ఎక్కుతున్నామని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేట్‌పరం కాకుండా చూశామన్న సీఎం, విశాఖకు రైల్వే జోన్ వస్తోందన్నారు. పిల్లను ఇచ్చినా, తెచ్చుకోవాలన్నా పదిసార్లు ఆలోచిస్తామని అదే విధంగా రాష్ట్రం కోసం కూడా పదితరాల ముందుకు ఆలోచించాలని అభిప్రాయపడ్డారు. పదిసార్లు ఆలోచించి ఓటు వేయాలని, అప్పుడే రాష్ట్ర ప్రగతి సాధ్యమవుతుందన్నారు. వాలంటీర్లు లేకున్నా ఇంటికెళ్లి మరీ పింఛను ఇస్తున్నాం: ఏ పార్టీ అధినేతకూ టీవీ, పేపర్ లేదని, ఒక్క జగన్‌కు మాత్రమే ఉందని, తప్పుడు వార్తలు రాసేందుకే పేపర్, టీవీ పెట్టుకున్నారని విమర్శించారు. నేరచరిత్ర ఉన్నవాళ్లు రాజకీయాల్లోకి వచ్చారన్న సీఎం, అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కలేదని, అందుకే బయట విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. హత్యలు, నేరాలు చేసేవారిని దగ్గరకు రానీయవద్దన్న సీఎం, మహిళల వ్యక్తిత్వంపై దాడి చేస్తున్నారని దుయ్యబట్టారు. వివేకా హత్య, కోడికత్తి, గులకరాయి పేరుతో డ్రామాలు ఆడారన్నారు. వైఎస్సార్సీపీ నిర్లక్ష్యం వల్ల పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయిందని, చేసిన తప్పును ఇతరులపై నెట్టడం వాళ్లకు అలవాటైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాలంటీర్ల వ్యవస్థ లేకున్నా ఇంటికెళ్లి మరీ పింఛను ఇస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

# భారత్‌తో సమస్య ఉంటే ఉత్పత్తులు కొనకండి'

మొదటి పేజి తరువాయి

భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్నాయి. మాకంటూ కొన్ని ప్రయోజనాలున్నాయి. వాటిని కాపాడాల్సిన బాధ్యత మా ప్రభుత్వంపై ఉంది. రైతులు, పాల ఉత్పత్తిదారుల ప్రయోజనాలను రక్షించడం ప్రభుత్వ లక్ష్యం. ఈ విషయంలో మా ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు. భారత్‌తో సమస్య ఉంటే తమ చమురును, శుద్ధిచేసిన ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేయొద్దు. వాటిని కొనుగోలు చేయాలని మేం ఎవర్నీ బలవంతం చేయడం లేదు' జైశంకర్ తెలిపారు.

### 'రష్యాతో వాణిజ్యం పెంచకుంటాం'

అలాగే దేశ ప్రయోజనాలతో పాటు ప్రపంచ అవసరాలను దృష్టిలో పెట్టుకునే రష్యా నుంచి భారత్? చమురును కొనుగోలు చేస్తున్నట్లు జైశంకర్ పేర్కొన్నారు. 2022లో చమురు ధరలు భగ్గుమనడం వల్ల అంతర్జాతీయంగా ఆందోళన నెలకొందని అన్నారు. ఆ సమయంలో రష్యా చమురును భారత్? కొనాలనుకుంటే అందులో ఎలాంటి అభ్యంతరం లేదని ప్రపంచవ్యాప్తంగా అభిప్రాయాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఎందుకంటే దాని వల్లే చమురు ధరలు స్థిరీకరిస్తాయని అందరికీ తెలిసిన విషయమే అని వివరించారు. మాస్కోతో తాము వాణిజ్యం పెంచుకోవాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అయితే ఉక్రెయిన్-రష్యా యుద్ధంపై భారత్ వైఖరి సుస్పష్టమని, ఆ దేశాల మధ్య ఉద్రిక్తతలు త్వరగా చల్లారని ఆకాంక్షిస్తున్నట్లు జైశంకర్ తెలిపారు. ఇటీవలి అనుభవం నేర్పిన పాఠం ఏమిటంటే ఎప్పుడూ ఒకే సప్లయి చైన్ లేదా ఒకే దేశంపై ఎక్కువగా ఆధారపడకూడదని జైశంకర్ అన్నారు. అంతేకాకుండా ఒకే మార్కెట్‌పై కూడా ఆధారపడకూడదని తెలిపారు. అది ఉత్పత్తికి సోర్స్ కావచ్చు లేదా ఉత్పత్తి నుంచి మార్కెట్ కావచ్చుని చెప్పారు. అంటే ఒకదాని నుంచి పూర్తిగా తెగదెంపులు చేసుకోవటం కాదుని, విస్తృతపరుచుకోవాలని అన్నారు.

### 'గతంలో ఇలా ఏ అధ్యక్షుడిని చూడలేదు'

ఈ సందర్భంగా ట్రంప్ విదేశాంగ విధానంపై ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుత అమెరికా అధ్యక్షుడిలా విదేశాంగ విధానాన్ని ఇంత బహిరంగంగా వెల్లడించిన ఏ అధ్యక్షుడినీ గతంలో మనం చూడలేదు. ఒక్క భారత్? గురించి కాదు ప్రపంచ వ్యాప్తంగా చాలా దేశాలతో ఆయన డీల్? చేస్తున్న తీరుకు, అనాదిగా వస్తున్న సంప్రదాయ పద్ధతులకు చాలా తేడా ఉంది. ఇక వాణిజ్య అంశాలతో పాటు వాణిజ్యేతర వాటికి కూడా సుంకాలు విధించడం కొత్తగా అనిపిస్తోంది' అని జైశంకర్ అన్నారు. అలాగే భారత్?-పాకిస్థాన్ మధ్య



యుద్ధాన్ని తానే ఆపాను అంటూ ట్రంప్ చేస్తున్న ప్రకటనలను కూడా జైశంకర్ తోసిపుచ్చారు. పాకిస్థాన్?కు సంబంధించిన విషయాల్లో భారత్? ఎటువంటి మధ్యవర్తిత్వాన్ని అంగీకరించదని అన్నారు. గతంలోనూ ఇలాంటి ప్రకటనలు చేసినప్పుడు కూడా భారత్? ఎప్పుడూ అంగీకరించలేదని స్పష్టం చేశారు. రష్యా చమురు కొనుగోలు చేస్తోందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అదనపు టారిఫ్?తో పాటు ఫెనాల్టి కూడా విధించారు. భారత్? నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై ట్రంప్ 50శాతం సుంకం విధించారు.

# ప్రజాస్వామ్యం డెఫిసిట్‌లో ఉంది- రాజ్యాంగం సవాళ్లను ఎదుర్కొంటోంది

మొదటి పేజి తరువాయి

బాగుండాలని ఆయన అభిప్రాయపడ్డారు.

### రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం!

"రాజ్యాంగాన్ని నేను సమర్థిస్తున్నాను. ఈ ప్రయాణం ఇలానే కొనసాగుతుంది. రాజ్యాంగాన్ని కాపాడడానికి, రక్షించడానికి నా వంతు కృషి నేను చేస్తూనే ఉంటాను. న్యాయమూర్తిగా నేను చేసిన ప్రమాణం అది" అని గువాహటి హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి అయిన జస్టిస్? రెడ్డి పేర్కొన్నారు.

### గౌరవప్రదమైన అంశం!

ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా తనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టడం చాలా గౌరవప్రదమైన విషయం అని జస్టిస్ రెడ్డి పేర్కొన్నారు. "మొదటిగా ఇది వైవిధ్యాన్ని సూచిస్తుంది. రెండోది నన్ను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మూడోది ఓటింగ్ బలం. మీరు కనుక ఓటింగ్ బలాన్ని విశ్లేషిస్తే జనాభాలో 63-64 శాతం కంటే ఎక్కువ మందికి నేను ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఇంతకంటే గౌరవం ఇంకేముంటుంది" అని ఆయన అన్నారు. జాతీయ ఐక్యను ప్రతిబింబించేలా ఏకాభిప్రాయంతో ఉన్నత రాజ్యాంగ పదవులను భర్తీ చేయాలనే వాదన ఉంది. దీనిపై ఆయన మాట్లాడుతూ, "అవును. ఏకాభిప్రాయం ఉంటే బాగుండేది. అదే నేను కూడా కోరుకుంటున్నాను. కానీ ప్రస్తుత రాజకీయ వ్యవస్థ విచ్ఛిన్నమైందని మీకు తెలుసు. ప్రస్తుత పరిస్థితుల్లో పోటీ అనివార్యం అయ్యింది" అని అన్నారు. 'గతంలో అధికార, ప్రతిపక్ష నేతలు అనేక జాతీయ సమస్యలపై సమన్వయంతో ముందుకు వెళ్లేవారు. దురదృష్టవశాత్తు నేడు అది ఏమాత్రం కనిపించడం లేదు' అని జస్టిస్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

### ఇది సిద్ధాంతాల మధ్య పోటీ

"ఉపరాష్ట్రపతి ఎన్నిక తనకు, ఎన్?డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్?కు మధ్య జరిగే పోటీ కాదు. అది రెండు వేర్వేరు సిద్ధాంతాలకు మధ్య జరిగే పోటీ. రాధాకృష్ణన్? ఆర్?ఎస్?ఎస్?కు చెందిన వ్యక్తి. నేను ఆ భావజాలానికి చాలా దూరంగా ఉంటాను. దానికి ఎట్టిపరిస్థితుల్లోనూ మద్దతు ఇవ్వను. ఎందుకంటే నేను



ఉదారవాద రాజ్యాంగపరమైన ప్రజాస్వామ్యవాదిని. కనుక ఇది రెండు సిద్ధాంతాల మధ్య పోటీ అనివార్యం అయ్యింది" అని జస్టిస్ బి.సుదర్శన్? రెడ్డి స్పష్టం చేశారు.

### అంతరాయాలు సహజమే!

"పార్లమెంట్?లో అంతరాయాలు కలిగించడం చట్టబద్ధమైన రాజకీయ కార్యకలాపం. వాస్తవానికి ఇదే పార్లమెంటరీ పద్ధతి. 'అంతరాయం కలిగించడం అంటే ఒక రకంగా తమ అసమ్మతిని తెలియజేయడమే అని' గతంలో దివంగత బీజేపీ నేత అరుణ్ జైట్లీ కూడా అన్నారు. వాస్తవానికి మీరు మాట్లాడడానికి, మీ అభిప్రాయాలను వ్యక్తపరచడానికి అనుమతించకపోతే, అప్పుడు తమ అసమ్మతిని తెలపడానికి అంతరాయం కలిగించడం సమర్థనీయమే. అయితే ఇది ప్రజాస్వామ్య ప్రక్రియలో ముఖ్యమైన అంతర్భాగం కావాలని నేను కోరుకోవడం లేదు" అని జస్టిస్ రెడ్డి స్పష్టం చేశారు.

### అమిత్?షా విమర్శలపై స్పందన

సల్వా జుడుం తీర్పుపై కేంద్ర హోంమంత్రి అమిత్? షా చేసిన విమర్శలను జస్టిస్? సుదర్శన్? రెడ్డి తిప్పికొట్టారు. "అమిత్?షాతో నేను నేరుగా ఘర్షణ పడాలని అనుకోవడం లేదు. సైద్ధాంతిక విభేదాలతో సంబంధం లేకుండా, ప్రతి పౌరుడి జీవితం, స్వేచ్ఛ, ఆస్తిని రక్షించడం న్యాయమూర్తిగా నాకున్న రాజ్యాంగబద్ధమైన విధి. సల్వా జుడుంపై ఇచ్చిన తీర్పు నా వ్యక్తిగతమైనది కాదు. అది సుప్రీంకోర్టు తీర్పు. సుమారు 40 పేజీలు ఉన్న ఆ తీర్పును అమిత్?షా చదవాలని నేను కోరుకుంటున్నాను. నిజానికి ఆయన తీర్పు చదివి ఉంటే, బహుశా నాపై ఇలాంటి వ్యాఖ్యలు చేసుండేవారు కాదు. ఈ విషయంలో నేను చెప్పేది ఇంతే. ఏదైనా చర్చలో మర్యాద అంటూ ఒకటుండాలి. అందుకే ఇక్కడితో ఆ విషయాన్ని నేను వదిలేస్తున్నాను" అని జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు.

### సోషలిస్ట్?, సెక్యులర్- వివాదం

విపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి అయిన జస్టిస్ రెడ్డి కుల గణనకు పూర్తి మద్దతు ప్రకటించారు. అలాగే రాజ్యాంగ పీఠికలో సోషలిస్ట్?, లౌకిక పదాలను చేర్చడాన్ని సమర్థించారు. ఈ పదాలు చేర్చకముందు రాజ్యాంగంలో అంతర్లీనంగా ఈ భావాలు ఉన్నాయని అన్నారు. "అత్యవసర పరిస్థితి ఉన్నప్పుడు 42వ రాజ్యాంగ సవరణ ద్వారా, రాజ్యాంగంలో సోషలిస్ట్, సెక్యులర్ పదాలు చేర్చిన మాట వాస్తవమే. అయితే తరువాత అధికారంలోకి వచ్చిన జనసంఘ్ కూడా దీనిని ఏకగ్రీవంగా ఆమోదించిన విషయం గుర్తుంచుకోవాలి" అని ఆయన పేర్కొన్నారు.

### గాంధీ, నెహ్రూ, అంబేద్కర్?

నేడు గాంధీజీ, నెహ్రూ, అంబేద్కర్? గురించి రకరకాల కథనాలు వస్తున్నాయి. దీనిపై జస్టిస్ రెడ్డి స్పందిస్తూ, "మీరు పైపైనే చూస్తే చాలా అపోహలు, అపార్థాలు వస్తాయి. కానీ వారు ముగ్గురూ గొప్ప ప్రజాస్వామ్యవాదులు, రిపబ్లికన్లు, వారు రాజ్యాంగ నీతి, నైతికతలను విశ్వసించారు. వారిని వేర్వేరుగా చూడడం దేశ ప్రయోజనాలకు మంచిది కాదు. ఒకరికి మద్దతు ఇవ్వడం, మరొకరిని వ్యతిరేకించడం, తప్పుడు కథనాల్ని సృష్టించడం దేశానికి ఏమాత్రం మంచిది కాదు" అని అభిప్రాయపడ్డారు.

## త్వరలో చంద్రయాన్?- 4'- 'ఇది భారత్‌కు స్వర్ణయుగం'

మొదటి మాడ్యూల్ 2028 నాటికి ప్రారంభమవుతుంది. ప్రధానమంత్రి (నెక్స్ట్ జనరేషన్ లాంచర్)కు ఆమోదం తెలిపారు. 2040 నాటికి భారత్? చంద్రునిపై అడుగుపెట్టనుంది" అని వి. నారాయణన్ తెలిపారు.

### ప్రధానమంత్రి మోదీ ఆలోచన అదే!

ఆ తర్వాత గ్రూప్ కెప్టెన్ శుభాంశు శుక్లా మిషన్? విజయాన్ని నారాయణ్ ప్రస్తావించారు. భారత్? తన గగన్‌యాత్రిని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపగలిగిందని తెలిపారు. ఆ విజయానికి ప్రధానమంత్రి మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. భారత్ తన సొంత రాకెట్‌లో అంతరిక్షంలోకి పంపే ముందు "గగన్‌యాత్రి"ని ఐఎస్?ఎస్?కు పంపాలనేది ప్రధానమంత్రి మోదీ ఆలోచన అని ఆయన వెల్లడించారు. "మన 'గగన్ యాత్రికుల్లో' ఒకరిని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి పంపడం మనం సాధించిన ప్రధాన విజయాలలో ఒకటి. మోదీ దార్శనికత ఈరోజు గొప్ప విజయానికి దారితీసింది. శుక్లా ఐఎస్?ఎస్?కు వెళ్లి సురక్షితంగా తిరిగి వచ్చారు. ఆయన ముగ్గురు సహచరులను కూడా మర్చిపోలేం. నలుగురు వ్యక్తులు మాకు సమానంగా వ్యక్తులేనని నేను ఎప్పటి నుంచో చెబుతున్నా" అని ఆయన అన్నారు.

### ఇది స్వర్ణయుగం: శుక్లా

మరోవైపు, అంతరిక్ష పరిశోధనలో భారతదేశానికి ప్రస్తుత సమయాన్ని స్వర్ణ యుగంగా శుభాంశు శుక్లా అభివర్ణించారు. భారత అంతరిక్ష కార్యక్రమం పట్ల ప్రపంచం మొత్తం ఉత్సాహంగా ఉందని తెలిపారు. ఒక్క మ న దేశానికే పరిమితం కాదని శుక్లా నొక్కిచెప్పారు. భారత అంతరిక్ష మిషన్ల పట్ల జపాన్, యూరోపియన్ అంతరిక్ష సంస్థలు చాలా ఉత్సాహంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గగన్‌యాన్, భారత్ అంతరిక్ష కేంద్రం మిషన్ల రూపంలో భారత్ చాలా పెద్ద ఆశయాలను కలిగి ఉందని శుక్లా తెలిపారు. "మనకు ముందుకు కొన్ని పెద్ద ఆశయాలు ఉన్నాయి- గగన్‌యాన్ మిషన్, భారతీయ అంతరిక్ష స్టేషన్, చంద్రునిపై అడుగుపెట్టడం. ఇక్కడ కూర్చున్న పిల్లలందరూ ఉత్సాహంగా ఉండటం దీనికి అవసరం. మాకు మీరు కావాలి. మనకు ఉన్న ధైర్యమైన ఆశయాలను సాధించడానికి, మాకు మొత్తం దేశ వనరులు అవసరం. నేను ఇక్కడ చూస్తున్న ఈ ఉత్సాహం ఈ గదికే పరిమితం కాకూడదు" అని ఆయన అన్నారు. "మేం ఏమి చేయాలనుకుంటున్నామో మీకు ఉత్సాహంగా ఉంది. నేను కూడా చాలా ఉత్సాహంగా ఉన్నాను. రెండేళ్ల క్రితం మేం ఈ వేడుకను జరుపుకోలేదు. ఒక సంవత్సరం లోపు మేం నిర్మించగలిగిన ఉత్సాహం ఇదే" అని చెప్పారు.

## ఏడు అంశాలు ఎజెండాగా పీఏసీ సమావేశం

ఈ సందర్భంగా ఓటు చోరీ లోగోను సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు.

### ఇక 'వోట్ చోరీ'పై ప్రజల్లోకి వెళ్లనున్న కాంగ్రెస్

### ఎజెండా అంశాలు ఇవే:

పీఏసీ సమావేశం ఏడు ఎజెండాలపై చర్చ జరుగుతోంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు, ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ చోడ్ ఉద్యమాన్ని రాష్ట్రంలో విస్తృతంగా చేపట్టే అంశం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం, జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహాలు, రాష్ట్రంలో పార్టీ సంస్థాగత నిర్మాణం, పెండింగ్ లో ఉన్న కమిటీల ఏర్పాటు, యూరియా కొరత పై బీఆర్ఎస్, బీజేపీ చేస్తున్న రాజకీయంతో పాటు ఇతర అంశాలపై ఈ సమావశంలో చర్చిస్తున్నారు.

వాడిని ఎన్కౌంటర్ చేయాలి.. లేదంటే మేము ఆత్మహత్య చేసుకుంటాం : సహస్ర పేరెంట్స్

### బీఆర్ఎస్ దుష్ప్రచారం: మహేశ్ కుమార్ గౌడ్

దేశంలో ఓట్ చోరీ పెద్దఎత్తున జరిగిందని బీజేపీ ఓట్ చోరీ తోనే మూడో సారి గెలిచిందని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ చేస్తున్న ఉద్యమాన్ని రాష్ట్రంలో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన అద్భుతమైన ఫలితాలు ఇస్తున్నదని రైతు భరోసా, రుణమాఫీ, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, సన్న బియ్యం లాంటి కార్యక్రమాలు మంచి స్పందన వస్తున్నాయని చెప్పారు. టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు ప్రజల్లో మంచి స్పందనతో పాటు ప్రజలు బ్రాహ్మరథం పడుతున్నారన్నారు. స్థానిక సంస్థలు ఎన్నికల్లో మనం ఘన విజయం సాధించేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల ను కూడా మనం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో యూరియా కొరతపై బీఆర్ఎస్ దుష్ప్రచారం చేస్తూ రైతుల్లో భయాందోళనలు సృష్టిస్తోందన్నారు. వీటన్నింటినీ చర్చించి ఒక ప్రణాళికతో ముందుకుపోదామని చెప్పారు.

# సంపాదకీయం

## క్రికెట్ జగత్తును శాసిస్తున్న భారత్

నరేంద్ర మోదీ మే 2014లో ప్రధానమంత్రి అయిననాటి నుంచీ మన దేశాన్ని 'విశ్వ గురు'గా చేయాలనే తమ ఆకాంక్షను భారతీయ జనతా పార్టీ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ బిగ్గరగా ప్రకటిస్తున్నాయి. సంవత్సరాలు గడిచిపోయాయి. అయినా ఆ రెండు సంస్థల ఆకాంక్ష నెరవేరడమనేది ఇంకా చాలా దూరంలోనే ఉన్నది. అంతర్జాతీయ రాజకీయాలలో మన వైఫల్యాలు ఏమైనప్పటికీ అంతర్జాతీయ క్రికెట్‌లో మన ప్రభ దేదీప్యమానంగా వెలిగిపోతోంది. అయితే భారత్ నిర్ణయాలు, చర్యలు సదా కాకపోయినా తరచుగానైనా క్రికెట్‌కు లబ్ధి కలిగించేవిగా ఉంటున్నాయా అనేది పూర్తిగా మరో విషయం. భారత క్రికెట్ నియంత్రణ సంస్థ (బీసీసీఐ) కార్యకలాపాలలో మరింత జవాబుదారీతనం, పారదర్శకత తీసుకువచ్చే లక్ష్యం (చివరకు ఇది నెరవేరనేలేదు)తో సుప్రీంకోర్టు 2017లో నియమించిన 'పాలనాధికారుల కమిటీ'లో నేను కొన్ని నెలల పాటు సభ్యుడుగా ఉన్నాను. ఇతర క్రికెటింగ్ బోర్డులు అన్నిటినీ తమ అడుగుజాడల్లోకి తీసుకురావాలనే ఆరాటం బీసీసీఐ అధికారులలో ప్రగాఢంగా ఉన్నట్టు నేను గమనించాను. ఒక చరిత్రకారుడుగా ఇది నన్ను కలవరపరిచింది. ఎందుకంటే గతంలో శ్వేతజాతుల సామ్రాజ్యవాద దురహంకారం క్రికెట్‌ను సమున్నతం చేసేందుకు ఎలా అవరోధమయిందో నాకు బాగా తెలుసు. 2022లో ప్రచురితమైన నా పుస్తకం '%ష్ట్రవ జశీఎశీఅషుుశ్రీష్ట్ర శీట జతీఅఎనెవ్%'లో ఇలా రాశాను: 'ఇంగ్లీష్, ఆస్ట్రేలియన్ ఆధిపత్యం తరచు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ విశాల ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేసిందని బీసీసీఐలోని నా సహచరులకు చెప్పాను. భారత్ ప్రస్తుత ప్రాబల్యమూ అదే విధంగా పరిణమిస్తున్నదని కూడా చెప్పాను. అంతర్జాతీయ రాజకీయాలలో అమెరికా వహిస్తున్న పాత్రనే అంతర్జాతీయ క్రికెట్‌లో నిర్వహించేందుకు భారత్ ఆరాటపడగూడదని నేను వాదించాను. ప్రపంచ దేశాల మధ్య సత్సంబంధాలు వర్ధిల్లేందుకు నియమనిబంధనలు నిర్దేశిస్తూ తన ప్రయోజనాలకు దోహదం చేయని అంతర్జాతీయ ఒడంబడికలను పూర్తిగా ఉపేక్షించడమే కదా అమెరికా పోకడ. క్రికెట్ జగత్తులో భారత్ ఆ తీరున వ్యవహరించకూడదు'. నా హెచ్చరికలు బధిరుని ముందు శంఖనాదమే అయ్యాయి. చదివినప్పుడు ఆ హెచ్చరికలు నా మనసులోకి మళ్లీ వచ్చాయి. 1909లో స్థాపితమైనకథతో లైయల్ పుస్తకం ప్రారంభమయింది. బ్రిటిష్ సామ్రాజ్య మైనింగ్ మ్యాగ్నెట్ ఏబ్ బెయిలీ మేధో శిశువు అయిన తొలి కాలంలో ఇంగ్లాండ్, శ్వేతజాతీయులు అత్యధికంగా ఉన్న ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్‌ల ఆధిపత్యంలో ఉండేది. క్రికెట్ ఎలా ఆడాలో ఈ దేశాలు, ముఖ్యంగా ఇంగ్లండ్ నిర్ణయించేది. కొత్త సభ్య దేశాలుగా ఏ దేశాలను చేర్చుకోవాలో, చేర్చుకోకూడదోబీ టూర్‌లు, సిరీస్‌ల షెడ్యూళ్లను, నియమాలు, నియంత్రణలనూ ఇంగ్లాండే ప్రధానంగా నిర్ణయించేది. క్రికెటింగ్ దేశాలు అయిన ఇండియా, పాకిస్థాన్, వెస్టిండీస్‌ను చులకనగా చూసేవారు, లెక్కలోకి తీసుకునేవారు కాదు. అంతర్జాతీయ క్రికెట్ వ్యవహారాలను ఎలా నిర్వహించాలనే విషయమై ఈ దేశాల మాటకు మన్నన ఉండేది కాదు. మరింత స్పష్టంగా చెప్పాలంటే అది పూర్తిగా సామ్రాజ్యవాద, జాత్యహంకార క్రీడా వ్యవస్థ (1946లో సైతం ఐసీసీ సమావేశాలలో బీసీసీఐ ప్రతినిధిగా ఒక ఆంగ్లేయుడే పాల్గొనేవాడు). 1950ల్లోను, ఆ తరువాయి దశాబ్దంలోను బ్రిటిష్ వలస రాజ్యాలు స్వతంత్ర దేశాలుగా ఆవిర్భవించాయి. ఐసీసీ తన విధి విధానాలలో మరింత ప్రజాస్వామ్యయుతంగా ఉండాలని ఆ కొత్త స్వతంత్ర దేశాల క్రికెట్ బోర్డులు వినయపూర్వకంగా విన్నవించుకునేవి. ఈ విషయంలో భారత్, పాకిస్థాన్‌లు తరచు కలిసికట్టుగా వ్యవహరించి, ఇంగ్లాండ్ ప్రాధాన్యం తగ్గించేందుకు ప్రయత్నించేవని లైయల్ వివరంగా రాశాడు. 1965లో గా మారింది. 1989లో '' అనే పదం స్థానంలోకి '' వచ్చింది. 2005లో ప్రధాన కార్యాలయం లండన్ నుంచి దుబాయికి మారింది. తద్వారా 'ఉపఖండంలోని తన కొత్త అధికార కేంద్రానికి ఆ సంస్థ చేరువయింది'. ఇటీవలి దశాబ్దాలలో ప్రపంచ క్రికెట్ వ్యవహారాల నిర్వహణ (అసమర్థ, అవినీతిదాయక నిర్వహణలో కూడా)లో భారత్ ఎలా ఆధిపత్యం చెలాయిస్తుందో లైయల్ రాశాడు. ఆయన కథనంలో కొన్ని పొరపాట్లు ఉన్నాయి. 1983 ప్రపంచ కప్ టోర్నమెంట్‌లో భారత్ విజయం ప్రాధాన్యాన్ని లైయల్ గుర్తించినట్టు కనిపించలేదుబీ సాక్ష్యాధారాలు చూపకుండానే, 2011 ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ విజయం 'మ్యాచ్ ఫిక్సింగ్' వల్లే సాధ్యమయిందని రాశాడు. మొత్తం మీద బీసీసీఐ మొరటు సామ్రాజ్యవాద ఆకాంక్షల గురించి లైయల్ రాసిన విషయాలు నిష్పాక్షికంగా ఉన్నాయి. బీసీసీఐ మాజీ అధ్యక్షుడు, ఐసీసీ చైర్మన్ శశాంక్ మనోహర్ అరుదైన వివేకవంతుడని పేర్కొంటూ బీసీసీఐ సంకుచిత ప్రయోజనాలకు అతీతంగా ఆలోచించిన, వ్యవహరించిన అగ్రశ్రేణి భారతీయ క్రికెట్ పాలనాధికారి అని లైయల్ వ్యాఖ్యానించాడు. అంతేకాకుండా 'శశాంక్ వంటి ప్రాజ్ఞులు ముఖ్యంగా భారత్‌లో అరుదుగా ఉంటారని' కూడా లైయల్ వ్యాఖ్యానించాడు. డిసెంబర్ 2024లో హోంమంత్రి అమిత్ షా కుమారుడు జై షా ఐసీసీ చైర్మన్ అయ్యాడు. లైయల్ ఇలా రాశాడు: 'ఒకప్పుడు ఎంసీసీ  విదేశీ విభాగం'గా ఉన్న ఐసీసీ ఇప్పుడు జాతీయవాద భారత రాజకీయ పార్టీ, దాని కార్పొరేట్ ఆకాంక్షల సాధనకు ఒక ఉపకరణమైపోయింది. ప్రపంచ క్రికెట్‌కు ఎంసీసీ ఒకప్పుడు ఎలా ఉండేదో ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్‌కు బీసీసీఐ అలా పరిణమిస్తోందని ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ టోనీ గ్రెగ్ సరిగానే భావించాడు. 'గ్యాంబ్లింగ్, అసమర్థ నిర్వహణ, ఐసీసీ సభ్య దేశాల మధ్య అధికారాల అసమ పంపిణీ మొదలైనవి ప్రస్తుతం క్రికెట్‌ను పీడిస్తున్న సమస్యలు' అని 2012లో ఆయన ఒక ఉపన్యాసంలో వ్యాఖ్యానించాడు.

# ముంబై చేస్తున్న హెచ్చరిక!



ప్రణాళికాబద్ధంగా లేని పట్టణీకరణను పరిహసిస్తూ తరచు ప్రకృతి వైపరీత్యాలు విరుచుకు పడుతున్నా పాలకులు మేల్కొనటం లేదనటానికి మళ్లీ నీట మునిగిన ముంబై మహానగరమే సాక్ష్యం. ముంబై దక్షిణ ప్రాంతంలో గురువారం ఉదయానికి 24 గంటల వ్యవధిలో ఏకధాటిగా 300 మి.మీ., పశ్చిమ శివారు ప్రాంతంలో 200 మి.మీ. వర్షం కురిసిందంటే కుంభవృష్టి ఏ స్థాయిలో ఉందో ఊహించుకోవచ్చు. నిన్నంతా దాదాపు ప్రశాంతంగానే ఉన్నట్టు కనబడిన ఆ మహానగరం, మళ్లీ భారీ వర్షాలుంటాయన్న హెచ్చ రికలతో బెంబేలెత్తుతోంది. ఏటా వర్షాకాలంలో కనీసం ఒక్కసారైనా వరదలు ముంబైని పలకరించటం ఆనవాయితీ. ఈసారి మే నెలలోనే ఒక రోజు నడుంలోతు వరదల్లో నగరం నానా యాతనలూ పడింది. ఆ నెలలో కొత్తగా ప్రారంభమైన వొర్లి మెట్రో స్టేషన్ భారీ వరదతో వణికిపోయింది. రెండు నెలలు గడిచాయో లేదో మళ్లీ నగరానికి కుంభవృష్టి తప్పలేదు. నిరుడు 21 దఫాలు 100 మి.మీ. వర్షం పడిందని గణాంకాలు చెబుతు న్నాయి. వాతావరణంలో పెనుమార్పులు విపత్తుల తీవ్రతను పెంచాయి. అస్తవ్యస్థ పట్టణీకరణ ఈ సమస్యను వందల రెట్లు పెంచింది. ఈసారి వర్షాలవల్ల సంపన్నులు, సినీతారలు నివసించే ప్రాంతాలు సైతం వరద నీటన మునిగాయి. ఇటీవలే ఆర్భాటంగా ప్రారంభించిన మోనోరైల్ సైతం భారీ వర్షాలతో విద్యుత్ సరఫరా అందక గంటసేపు నిలిచిపోయింది. చివరకు అద్దాలు బద్దలుకొట్టి వందమంది ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకురావాల్సి వచ్చింది. ముంబై తూర్పు శివారులోని మీథి నది ఆ మహానగరంపై విరుచుకుపడింది. అయిదు రోజులపాటు వరసగా కురిసిన వర్షాలతో ఆ నది కట్టు తెంచుకుని అటువైపుగల రైల్వే ట్రాక్‌లన్నిటినీ ముంచెత్తింది. అరేబియా సముద్రం భారీ కెరటాలతో అల్లకల్లోలంగా ఉండటంతో దానిలో కలవాల్సిన మీథి వరద నీరు కాస్తా వెనక్కొచ్చి నగరంలోని అనేక ప్రాంతాలను జలమయం చేసింది. హైదరాబాద్ నగరంలో మూసీ మాదిరిగా ముంబైలో మీథి నదిని కూడా మురికిమయం చేశారు. అందులో 70 శాతం మురికినీరు కాగా, 30 శాతం చెత్తాచెదారం, 10 శాతం పారిశ్రామిక వ్యర్థాలు కలుస్తున్నాయి. ప్రకృతి వైపరీత్యా లుగా కనబడు తున్నవన్నీ సారాంశంలో మానవ తప్పిదాల పర్యవసానం. గత యేభైయ్యే ళ్లుగా నగరాన్ని విస్తరించుకుంటూ పోవటమే తప్ప అందుకు తగిన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టినవారు లేరు. అలాగని మీథి నది ప్రక్షాళనకు ప్రయత్నాలు జరగ లేదని కాదు. 2013%-%23 మధ్య బృహన్ ముంబై కార్పొరేషన్ (బీఎంసీ) రూ. 2,000 కోట్లు వ్యయం చేసింది. కానీ చివరకు తాజా వర్షాల ధాటికి మురికి నీటితో, ప్లాస్టిక్ వ్యర్థాలతో నివాస ప్రాంతాలన్నీ నిండిపోయాయి. 70వ దశకం వరకూ పరిశుభ్రంగా ఉండే ఆ నది మురికి కూపంగా మారిందంటే పాలకులు, అధికార యంత్రాంగం నిర్లక్ష్యమే కారణం. భౌగోళికంగా ముంబై తీరం పశ్చిమ కనుమలకు దగ్గరలో ఉంది. వాటివల్ల నైరుతి రుతుపవనాల్లో గాలుల తీవ్రత హెచ్చుగా ఉంటుంది. అందుకే ఏటా భారీవర్షాలు, వరదలు తప్పవు. దేశ ఆర్థిక రాజధానిగా, ఢిల్లీ తర్వాత అత్యధిక జనసాంద్రత గల నగరంగా ముంబై మన దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రాణప్రదమైనది. దేశ జీడీపీలో ఆ నగరం వాటా దాదాపు 7 శాతం. కానీ వరదలు ముంచుకొచ్చిన ప్రతిసారీ మౌలిక సదుపాయాలు దెబ్బతినటం, ఉత్పాదకత పడకేయటం రివాజైంది. పునర్నిర్మాణానికి ఏటా రూ. 550 కోట్ల వ్యయమవుతోంది. నిజానికి ఈ సంక్షోభం అక్కడే కాదు... దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల పాలకులనూ పునరాలోచనకు పురిగొల్పాలి. నగర నిర్మాణాల్లో ఎలాంటి మెలకువలు తీసుకోవాలో, పెద్ద నగరాల నిర్మాణంపై మోజువల్ల చివరకు జరిగేదేమిటో గ్రహించేలా చేయాలి. కానీ అదెక్కడా కనబడదు. ఆంధ్రప్రదేశ్‌లో రాజధాని అమరావతి తాజా వర్షాలకు ఎంత దయనీయ స్థితిలో పడిందో కనబడుతూనే ఉంది. పెద్ద నగరాల నిర్మాణంవల్ల జనసాంద్రత పెరిగి మౌలిక సదుపాయాల కల్పన అసాధ్యమవుతుందనీ, పైగా అభివృద్ధి మొత్తం ఒకే చోట కేంద్రీకరించటం వల్ల ఇతర ప్రాంతాలు ఎప్పటికీ ఎదుగూబొదుగూ లేకుండా ఉండిపోతాయనీ నిపుణులు హెచ్చరిస్తున్నా ముఖ్యమంత్రి చంద్రబాబు తలకెక్కటం లేదు. మన కోసం ప్రకృతి మారదు. మనమే దానికి అనుగుణంగా మారాలన్న స్పృహ పాలకులకు కలగాలి. మళ్లీ మళ్లీ మునుగుతున్న ముంబై మహానగరాన్ని చూసైనా గుణపాఠం నేర్వకపోతే భవిష్యత్తు క్షమించదు.

# తెలంగాణ విధాతపై వికృత రాజకీయం



నా తెలంగాణ ప్రజలారా! సమస్త ఉద్యోగ, రైతు సోదరులారా.. నేను చెప్పదలుచుకున్నది ఏమిటంటే.. 1956 నుంచి 2014 దాకా మనకు హక్కుగా దక్కాల్సిన ఉద్యోగాలు, నిధులు ఇవ్వక, సేద్యం కోసం నీళ్లు ఇవ్వక మన రైతాంగాన్ని అప్పటి ఆంధ్ర పాలకులు నానాయాతనలకు గురిచేశారు. వారి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కేసీఆర్ నాయకత్వంలో అలుపెరగని పోరాటం చేసి 2014లో తెలంగాణను సాధించుకున్నాం. స్వరాష్ట్రంలో తెలంగాణ అభివృద్ధికి కావాల్సిన నీళ్లు, విద్యుత్తు, ఉద్యోగ నియామకాలు, మౌలిక వసతుల కల్పనకు కేసీఆర్ సర్కారు తొలి ప్రాధాన్యం ఇచ్చింది. పేదలకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు, ఇంటింటికి తాగునీరు, ఉచిత కరెంటు లాంటి ఎన్నో పథకాలను తీసుకొచ్చింది. ప్రాజెక్టులు, కాలువల ద్వారా ప్రతి ఎకరాకు నీళ్లు పారించడమే కాకుండా మోటర్లకు 24 గంటల ఉచిత కరెంట్ ఇచ్చింది. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ప్రతి మండలంలో దవాఖానలు పెట్టి, నయా పైసా ఖర్చు లేకుండా ప్రతి వ్యక్తికి ఉచితంగా ఎన్నో పరీక్షలు జరిపించింది. తద్వారా దేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కేసీఆర్ పాలన 'రామరాజ్యం'గా పేరొందింది. అల్లర్లు, కులమతాల వైషమ్యాలు లేకుండా ప్రజా పాలన సాగిస్తూ కేసీఆర్ హయాంలో దేశంలోనే నంబర్ వన్ రాష్ట్రంగా తెలంగాణ అభివృద్ధి చెందింది. ఇదే కాంగ్రెస్, బీజేపీలకు కన్నుకుట్టేలా చేసింది. అప్పటి బీఆర్ఎస్ నాయకులు, ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు ఎలాంటి కమీషన్లు ఇవ్వకుండా వారి నోర్లు కట్టినందుకు, వాళ్లు ఇవ్వాళ చిల్లర రాజకీయాలు చేస్తున్నారు. ముక్కలు ఆంధ్ర వాళు తిని, బొక్కలు పడేయంగనే వీరి నోర్లు మూతబడ్డాయి. 1969 నాటి ఉద్యమంలో 369 మంది తెలంగాణ విద్యార్థులు, రైతులు చనిపోయినా కఠిన హృదయమున్న ఇందిరాగాంధీ తెలంగాణ ఇవ్వకుండా మోసం చేశారు. దానికితోడు అప్పటి తెలంగాణ ప్రజా సమితి (టీపీఎస్) నాయకులకు గవర్నర్, మంత్రి, ఇతర పదవులు ఇవ్వడంతో వారి నోర్లు మూతబడి, టీపీఎస్ అర్ధాంతరంగా మూతబడింది. ఇప్పుడున్న కె.కేశవరావు కూడా అపరాధియే. స్వలాభం కోసం ఏమైనా చేసే రకం. బీఆర్ఎస్‌లో ఉండి పదవులు అనుభవించి, కేసీఆర్‌ను మోసం చేసిన అవకాశవాది. ఆయనను ఎంత అన్నా తక్కువే. కాంగ్రెస్‌లో చెల్లని రూపాయిగా మారిన కేకే వంటి చాలా మంది కాంగ్రెస్ నాయకులకు కేసీఆర్ ఆశ్రయం ఇచ్చి ఆదరించారు. కానీ, నేడు అందుకు ప్రతిఫలంగా దుష్ట పరిపాలనకు సలహాదారుడిగా మారి కేసీఆర్‌పై కుట్రలను ప్రోత్సహిస్తున్న వీరిని ఏం చేసినా తప్పు లేదు. కేసీఆర్‌ను, హరీశ్‌రావును, అప్పటి ఇంజినీర్లను దోషులుగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును చూసిన విదేశీయులు కూడా దాన్ని ఒక ప్రపంచ అద్భుతంగా కీర్తించారు. కాళేశ్వరం ద్వారా శ్రీరాంసాగర్, బంజేపల్లి, నిజాంసాగర్, రాష్ట్రంలోని అన్ని చెరువులు, కుంటలను నింపి కంపెనీల అవసరాలకు నీళ్లు ఇస్తూనే, తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించారు. 2001లో టీఆర్ఎస్ పార్టీ స్థాపించి, జయశంకర్ సార్ ప్రోత్సాహంతో అలుపెరగని పోరాటాలు చేసి, కేంద్రంలోని అనేక పార్టీలను ఒప్పించి, తెలంగాణ ఆవశ్యకతను వారికి చెప్పి, పార్లమెంట్‌లో బిల్లు పెట్టించి మరీ ప్రత్యేక తెలంగాణకు ఊపిరిపోసిన కేసీఆర్‌ను తెలంగాణ గాంధీ అని పిలవడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. నాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మన రైతులు, ఉద్యోగులు పడుతున్న కష్టాలకు చెక్ పెట్టిన తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్. 2014లో పోరాట ఫలితంగా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటైంది. అంతేకానీ, కాంగ్రెస్ వాళ్లు అంటున్నట్టు సోనియమ్మ ఇవ్వలేదు. ఇప్పటి కాంగ్రెస్ అధిష్ఠానం 'కనులుండి చూడలేరు, మనసుండి కానలేరు' అన్నట్టుగా.. తెలంగాణపై కక్షగట్టిన బీజేపీ మన రాష్ట్రానికి రావాల్సిన నిధులను ఇవ్వలేదు. అయినా మొక్కవోని దీక్షతో తెలంగాణను అభివృద్ధి పథాన నిలిపిన కేసీఆర్‌ను బద్నాం చేయడానికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తాము చెప్పిన విధంగా రిపోర్టు ఇచ్చేందుకే కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ పేరిట జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించారు. కాబట్టి కాంగ్రెస్, బీజేపీ నేతల చెప్పుడు మాటలు విని జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక తయారు చేసినట్టుగా అనిపిస్తున్నది. కాళేశ్వరం కింద సాగుబడి చేస్తున్న రైతులను, బడిపిల్లలను, గ్రామస్థులను, స్త్రీలను కలిసి వారి అభిప్రాయాలను కూడా సేకరించి ఉంటే, 19 నెలల క్రితం వచ్చిన నీళ్లు, కరెంటు ఇప్పుడెందుకు రావడం లేదన్న విషయాలు పూర్తిగా ఆయనకు తెలిసేవి. ఏ ప్రభుత్వంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారు, ఏ ప్రభుత్వంలో కష్టాలు అనుభవిస్తున్నారో కూడా తెలిసేది. కేసీఆర్‌ను, హరీశ్‌రావును, అప్పటి ఇంజినీర్లను దోషులుగా నిలబెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టును చూసిన విదేశీయులు కూడా దాన్ని ఒక ప్రపంచ అద్భుతంగా కీర్తించారు. కాళేశ్వరం ద్వారా శ్రీరాంసాగర్, బంజేపల్లి, నిజాంసాగర్, రాష్ట్రంలోని అన్ని చెరువులు, కుంటలను నింపి కంపెనీల అవసరాలకు నీళ్లు ఇస్తూనే, తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఈ 19 నెలల నుంచే నీటి కష్టాలు ఎందుకు వస్తున్నాయి? చేలు ఎందుకు ఎండుతున్నాయి? ప్రజలకు తాగునీరు ఎందుకు రావట్లేదు? వ్యవసాయానికి నీళ్లు ఇవ్వాలని రైతులు ఎందుకు ఆందోళనలు చేస్తున్నారు? ఈ ప్రశ్నలకు 'ప్రజా ప్రభుత్వం' సమాధానం చెప్పాలి. పక్క రాష్ట్రానికి చెందిన రిటైర్డ్ అధికారులను సలహాదారులుగా పెట్టుకుని ఏం సాధించారు? తెలంగాణను ఎండబెట్టి, ఆంధ్రను సుభిక్షం చేయడమేనా? రైతుభరోసా, ఆసరా, కల్యాణలక్ష్మి-తులం బంగారం, రెండు లక్షల ఉద్యోగాలు, ఉద్యోగులకు పీఆర్సీ-డీఏలు, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి హామీలను ఈ ప్రభుత్వం నెరవేర్చాలి. గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించాలి.

# ఎన్నికల కమిషనర్‌పై అభిశంసన సాధ్యమా?

భారత ప్రజాస్వామ్యానికి ఎన్నికల సంఘం (ఈసీ) వెన్నెముక. స్వేచ్ఛాయుత, నిష్పక్ష పాత ఎన్నికల నిర్వహణకు రాజ్యాం గం ఈసీకి అపారమైన స్వతంత్రతను కల్పించింది. అయితే, ఇటీవల కాలంలో ఈ అంశం రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రతిపక్ష 'ఇండియా' కూటమి సీఈసీ స్వతంత్రతను పునరుద్ధరిస్తామని, తొలగింపు ప్రక్రియను సంస్కరిస్తామని ప్రకటించిన నేపథ్యంలో, ఈ అభిశంసన ప్రక్రియ వారి ప్రణాళికలో ఎంతవరకు పనిచేస్తుంది అనేది ప్రశ్నార్థకం.




### ఎన్ని సినిమాలు ఫ్లాప్ అవుతున్నా.. సినిమా వాళ్లు మారరా?

ఇటీవలి కాలంలో, ఈసీ పనితీరుపై రాజకీయ వర్గాల నుండి తీవ్ర విమర్శలు, ముఖ్యంగా అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు అధికం అయ్యాయి. ఈ నేపథ్యంలోనే, 'భారత కూటమి' సీఈసీ నియామక ప్రక్రియతో పాటు, తొలగింపు ప్రక్రియను కూడా సంస్కరిస్తామని ప్రతిపాదించింది. తాజాగా, ఆ కూటమి ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో తన రాజ్యాంగ విధిని నిర్వర్తించడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ ఆయనను అభిశంసించడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

### బహుజన అస్తిత్వ గొంతు.. గౌతమి మాసుల

### అభిశంసన ఏ కారణాలతో ప్రవేశపెట్టొచ్చు?

అయితే అభిశంసన చేయడం అంత ఈజీ కాదు. సీఈసీని కేవలం రెండు నిర్దిష్ట కఠినమైన కారణాలతో మాత్రమే తొలగించవచ్చు. అవి నిరూపితమైన దుష్ప్రవర్తన అంటే బాధ్యతారహితంగా లేదా అక్రమంగా వ్యవహరించినట్లు స్పష్టమైన ఆధారాలతో నిరూపించబడటం, రెండవది అసమర్థత అంటే తమ విధులను నిర్వర్తించడంలో శారీరకంగా లేదా మానసికంగా అసమర్థులైనట్లు రుజువు కావడం. అయితే ఈ రెండు కారణాలను నిరూపించడం అంత సులభం కాదు. ఆర్టికల్ 324(5) కింద సీఈసీని తొలగించే ప్రక్రియ సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అభిశంసనతో సమానం. ఈ ప్రక్రియ పార్లమెంటులో తీర్మానం ప్రవేశ పెట్టడం (లోక్‌సభలో 100 మంది, రాజ్యసభలో 50 మంది ఎంపీల మద్దతు), విచారణ కమిటీ ఏర్పాటు, ఆపై ఉభయ సభలలో 'ప్రత్యేక మెజారిటీ' (సభ మొత్తం సభ్యుల మెజారిటీ, హాజరై ఓటు వేసిన వారిలో మూడింట రెండు వంతుల మెజారిటీ)తో ఆమోదం పొందడం వంటి కఠినమైన దశలను కలిగి ఉంటుంది. అనంతరం రాష్ట్రపతి ఉత్తర్వులతో తొలగింపు జరుగుతుంది. ఈ కఠిన నిబంధనల కారణంగా, భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఇప్పటివరకు ఏ సీఈసీని ఈ ప్రక్రియ ద్వారా తొలగించలేదు. ఈ అభిశం సన తీర్మానంపై కనీసం 14 రోజుల ముందు నోటీసు ఇవ్వాల్సి ఉంటుంది. అంటే, భారత కూటమి నాయకులు శీతాకాల సమావేశాల్లో దీనిని ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

### సమస్యల వలయంలో ఆదివాసీ పల్లెలు..

గతంలో ఎప్పుడైనా ఇలా జరిగిందా?

ఈసీ స్వతంత్రతపై ఆరోపణలు రావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో నవీన్ చావ్లా ఎన్నికల కమిషనర్‌గా ఉన్నప్పుడు కూడా ఇలాంటి వివాదం చెలరేగింది. 2009లో అప్పటి ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎన్. గోపాల స్వామి, నవీన్ చావ్లాను తొలగించాలని రాష్ట్రపతికి సిఫారసు చేశారు. చావ్లా కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, పక్షపాత వైఖరిని అవలంబిస్తున్నారని గోపాలస్వామి ఆరోపించారు. అయితే, రాష్ట్రపతి ఈ సిఫారసును తిరస్కరించారు. ఈ వివాదం, ఎన్నికల కమిషనర్‌ల తొలగింపు ప్రక్రియలో సీఈసీకి ఉన్న అధికారాలు, ప్రభుత్వ జోక్యంపై తీవ్ర చర్చకు దారితీసింది. ఆ సమయం లో ప్రతిపక్ష బీజేపీ చావ్లా తొలగింపునకు పట్టుబట్టగా, అప్పటి యూపీఏ ప్రభుత్వం గోపాలస్వామి సిఫారసును తోసిపుచ్చింది. ఈ సంఘటన, ఈసీలోని కీలక పదవులపై రాజకీయ నియామకాల ప్రభావం నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన స్వతంత్ర సంస్థలో అంతర్గత విభేదాలు ఎలా తలెత్తగలవో స్పష్టం చేసింది. ఇది సీఈసీకి ఉన్న ప్రత్యేక రక్షణను ఎత్తిచూపుతూనే, ఇతర ఎన్నికల కమిషనర్లకు అటువంటి రక్షణ లేకపోవడంపై రాజ్యాంగపరమైన ప్రశ్నలను రేకెత్తించింది.

### మీ పేర్లేంటి?

### తొలగింపు ప్రక్రియ ఏలా?

ఈ అభిశంసన ప్రక్రియ రాజ్యాంగ నిర్మాతలు కల్పించిన ఒక బలమైన సాధనం. అభిశంసన అనేది కేవలం అధికారానికి సంబంధించిన సాధనం కాదు, ఇది రాజ్యాంగ విధులను రక్షించడానికి ఉద్దేశించిన కవచం అని వారు గ్రహించాలి. అయితే, రాజ్యాంగపరంగా ఇటువంటి ప్రక్రియ ఉండటం, అత్యంత అరుదైన, తీవ్రమైన పరిస్థితుల్లో జవాబుదారీతనాన్ని నిర్ధారించడానికి ఒక కీలకమైన నియంత్రణగా పనిచేస్తుంది. ప్రతిపక్ష కూటమి ఈ ప్రక్రియను రాజకీయ ప్రతీకార చర్యగా కాకుండా, స్పష్టమైన ఆధారాలతో నిరూపించాలి. ఆధారాలు చూపించలేకపోతే పార్లమెంటరీ ప్రక్రియ దుర్వినియో గానికి ఒక ఉదాహరణగా నిలుస్తుంది. ఇది ఈసీ స్వతంత్రతకు మరింతగా నష్టం కలిగిస్తుంది. అదే సమయంలో, నిస్సందేహంగా, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను

అక్షర విజేత



# మత్తు పదార్థాలకు బానిస కావద్దు

**పట్టణ సిఐ ఆది ప్రసాద్**



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: యువకులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటికి బానిసలు అయితే అందమైన జీవితం వ్యర్థమవుతుందని తరపున పట్టణ సిఐ బి ఆది ప్రసాద్ హితవు పలికారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, డి.ఎస్.పి విశ్వనాథ్ ఆదేశాల మేరకు పట్టణంలోని యాగళ్లపల్లిలో యువకులకు గంజాయి వినియోగం నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గంజాయి, మద్యం, గుట్కా వంటి మత్తు పదార్థాలు వాడటం వల్ల జీవితాలు నాశనం అవుతాయి అన్నారు. విద్యార్థి దశలోనే చాలామంది మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారంటూ ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తేలికగా సంపాదించాలని తాపత్రయంతో దొంగతనాలకు సైబర్ క్రైమ్ లకు పాల్పడుతున్నారన్నారు. విద్యార్థి దశలోనే జీవిత లక్ష్యాలను ఎంచుకొని ఆ వైపుగా పయనించాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్ఐ బాదం శ్రీనివాస్, ట్రైనీ ఎస్సై వెంకటరమణ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ కాశి అన్నపూర్ణేశ్వరి ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం

**మంగళగిరిలో అన్నదాన మహోత్సవం**

**భక్తుల సేవే పరమార్థం ఆకలితో వచ్చేవారు అన్నప్రసాదం స్వీకరించి సంతృప్తిగా వెళ్లడం మాకు ఆనందాన్నిస్తుంది**

**ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు**



అక్షర విజేత మంగళగిరి: మంగళగిరి శివాలయం వద్ద గల శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామివారి దేవస్థానం మెట్ల మార్గం దగ్గర అన్నదాన మహోత్సవం కార్యక్రమం భక్తులతో కిటకిటలాడింది. భక్తుల సందడితో పాటు భక్తి కాంతులు వెదజల్లుతూ శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం శనివారం జరిగింది. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు తో పాటు జనసేన నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు స్వయంగా అన్నప్రసాద వితరణలో పాల్గొని భక్తులకు భోజనాన్ని అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు మాట్లాడుతూ గత రెండేళ్లుగా ఎటువంటి విరామం లేకుండా ప్రతి నెల అమావాస్య సందర్భంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమం వెనుక 40 మంది దాతల సహకారం ఉందని, వారి ఉదారత వల్లే భక్తులకు ఆహారం అందించే అవకాశం లభిస్తోందని అన్నారు. "భక్తుల సేవే పరమార్థం. ఆకలితో వచ్చే వారు అన్నప్రసాదం స్వీకరించి సంతృప్తిగా వెళ్లడం మాకు ఆనందాన్నిస్తుంది" అని సాంబశివరావు పేర్కొన్నారు. భక్తులు 3000 వేల మందికి పైగా పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారని ఆయన అన్నారు జనసేన నియోజకవర్గం తిరుమలశెట్టి కొండలరావు మాట్లాడుతూ శ్రీ కాశీ అన్నపూర్ణ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అమావాస్య రోజున శివాలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని ఆయన అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న ట్రస్ట్ సభ్యులను ఆయన కొనియాడారు. అన్నప్రసాదం కోసం భక్తులు భారీగా క్యూ కట్టి నిలబడ్డారు. స్థానికులు కూడా ఈ సేవా కార్యక్రమాన్ని అభినందించారు.ఈ విధమైన సేవా కార్యక్రమాలు కొనసాగాలి" అని పలువురు భక్తులు అభిప్రాయపడ్డారు.మెట్ల మార్గం మొత్తం పుణ్యక్షేత్ర వాతావరణంలో సాగిన ఈ అన్నదాన కార్యక్రమం పుణ్యక్షేత్రం సాక్షిగా నిస్వార్థ సేవకు నిదర్శనంగా నిలిచింది.ఈ కార్యక్రమంలో పుప్పాల కోటేశ్వరరావు, కర్నాటి శివ సత్యనారాయణ, పెరుమాళ్ళ సుబ్రహ్మణ్యం, పంచల శివన్నారాయణ, చాగంటిపాటి దేవవర్ధన్, ఖడ్గ శ్రీనివాసరావు, పందేటి శ్రీను, కళ్ళం శివ సాంబిరెడ్డి, ఆలూరి ఉమామహేశ్వరరావు, ప్రసాద్, భోజన పల్లి తాండవ, చీదేళ్ల వాసు, కోదాడ శ్రీనివాసరావు, చిరుమామిళ్ల రంగారావు, యేల్చూరి వెంకట సుబ్బారామిరెడ్డి, వీర రాఘవులు, నంద్యాల గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పద్మశ్రీ అవార్డు కోసం బుల్లా వినతి...



అక్షర విజేత మంగళగిరి: మంగళగిరి తహశీల్దార్ కార్యాలయంలో పద్మశ్రీ అవార్డు- 2026కు తన పేరును సిఫార్సు చేయాలని కోరుతూ స్థానిక ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుల్లా రాజారావు శనివారం తహశీల్దార్ కే దినేష్ రాఘవేంద్ర ను కలసి వినతిపత్రం అందజేశారు. అనంతరం బుల్లా మాట్లాడారు. పద్మశ్రీ అవార్డు - 2026 కు గత నెలలో కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో సుమారు 40 సంవత్సరాల నుంచి చర్మకారులు, డప్పు కళాకారులు, ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ఎంతో సేవలు అందించడం జరిగిందన్నారు. తన సేవలను గుర్తించి తమ పేరును కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరుతూ ఈనెల 13వ తేదీన టీడీపీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోపాటు, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, విజయవాడ, బాపట్ల ఎంపీలు కేసినేని నాని, తేనేటి కృష్ణ ప్రసాదు లను కూడా వేర్వేరుగా కలసి వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.

## విద్యార్థులకు హెచ్ఐవి/ ఎయిడ్స్ మరియు మాదక ద్రవ్యాలు (డ్రక్స్) పై అవగాహన కార్యక్రమం:-







అక్షర విజేత గుంటూరు : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ ఆదేశాలు మేరకు, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ మరియు నివారణ సంస్థ (దిశ ) పర్యవేక్షణలో ఈ రోజు (23/8/25) గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం కేంద్రం గవర్నమెంట్ డిగ్రీ కళాశాల నందు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ప్రాజెక్ట్ విద్యార్థులకు ఇంటెన్సీఫైడ్ ఐ ఈ సి క్యాంపెయిన్ 2025 ద్వార ఎయిడ్స్ పై అవగాహన




కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమములో జోనల్ సూపర్వైజర్ బి నాగేశ్వరరావు మాట్లాడుతూ యువకులు హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా గా ఉండాలి అనీ లైంగికంగా అంటించుకొనే వ్యాధి అని,అంటువ్యాధి కాదని అలాంటి వారిని ప్రేమతో ఆదరించాలని వారిపై చిన్నచూపు వివక్షత చూపరాధని వివరించారు తరువాత హెచ్ఐవి ఎయిడ్స్ అంటే ఏమిటి ఎన్ని విధాలుగా వస్తుంది రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మరియు యాంటీ రిట్రో వైరల్ తెరఫీ మందులు గురించి వివరించారు అదేవిధంగా విద్యార్థులు చదువుతో వ్యక్తి గత శుభ్రత పట్ల శ్రద్ధ వహించి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యంగా చిన్న వయసులోనే (డ్రక్సు )మాదక ద్రవ్యాలకు అలవాటుపడి మానసికముగాను ఆరోగ్యంగాను పాడుచేసు వారి జీవితాలలో తల్లీ దండ్రులకు కన్నీరు మిగుల్చున్నారు అని చూచించారు ఈ కార్యక్రమంలో కళాలశాల ప్రిన్సిపల్ డా: వి శ్రీదేవి సిబ్బంది యం విజయకుమార్, ఏడుకొండల రావు, లక్ష్మన్ రావు రవికుమార్ , శ్రీ రామ సుబ్బులు , గణేష్ కస్టర్ లింక్ వర్కర్స్ గాయిత్రి, జాన్ బనియన్ విద్యార్థులు పాల్గొన్నారు

# పల్నాడు జిల్లా పోలీస్

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు 153 వ జయంతి వేడుకలను పోలీసు ప్రధాన కార్యాలయం నందు ఘనంగా నిర్వహించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి.శ్రీనివాస రావు ఐపీఎస్**



అక్షర విజేత పల్నాడు జిల్లా:ఈరోజు ది. ఆగస్టు .23.2025 తేదీన జిల్లా పోలీస్ కార్యాలయంలో స్వాతంత్ర్య సమరయోధులు,ఆంధ్ర రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ఆంధ్ర కేసరి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్భంగా ఆయన చేసిన త్యాగాలను స్మరించుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... స్వాతంత్ర్య పోరాటంలో ఆయన చూపిన తెగువ, ధైర్యం నిరుపమానం. సైమన్ గో బ్యాక్ అంటూ బ్రిటీష్ వారి తుపాకీ గుండ్లకు ఎదురు నిలిచి ఆంధ్రకేసరి గా (ఆంధ్ర సింహం) పేరు పొందారన్నారు. 1921 అక్టోబర్ 29 న స్వరాజ్య అనే దిన పత్రికను ప్రారంభించి కొద్ది కాలంలోనే తెలుగు, తమిళ భాషలలో మంచి ఆదరణ పొందేలా కృషి చేసారు. రాష్ట్ర అభివృద్ధికి ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విశేష కృషి చేశారన్నారు. ప్రకాశం పంతులు నిరుపేద కుటుంబం నుండి వచ్చి ముఖ్యమంత్రి అయిన వ్యక్తిగా,తన ధైర్యం, పట్టుదల ద్వారా ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఒక ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ(అడ్మిన్) జె వి.సంతోష్ , ఏ.ఆర్ అదనపు ఎస్పి వి.సత్తి రాజు , ఏఆర్ డిఎస్పి మహాత్మా గాంధీ రెడ్డి, ఎస్ బి- 1 సిఐ బి సురేష్ బాబు , వెల్ఫేర్ ఆర్ఐ ఎల్ గోపీనాథ్ ఎం టి.ఆర్ ఐ ఎస్.కృష్ణ అడ్మిన్ ఆర్ ఐ.ఎం రాజా ,ఇతర పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ అవగాహన సదస్సు



అక్షర విజేత నాదెండ్ల: నాదెండ్ల మండలంలోని నాదెండ్ల గ్రామంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం మరియు అవగాహన సదస్సును ఉద్యాన శాఖ పల్నాడు జిల్లా మరియు గోద్రెజ్ ఆగ్రోవేట్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారి సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఆయిల్ పామ్ అంటే నూనె పంట. మార్కెట్లో ఎప్పుడు డిమాండ్ ఉన్న పంట . ప్రతి సంవత్సరం ఒక లక్ష కోట్లు ఖర్చుపెట్టి విదేశాల నుండి 150 లక్షల టన్నుల వంట నూనెను దిగుమతి చేసుకుంటున్నారు. పామాయిల్ మొక్కలు నాటిన నాలుగు సంవత్సరాల నుండి కాపు మొదలై 30 సంవత్సరాల వరకు నిరంతరం దిగుబడితో నిరంతర ఆదాయము వస్తుంది . దీనిలో తెగుళ్లు చీడపీడలు ఇతర పంటలతో పోలిస్తే చాలా తక్కువగా ఉంటుంది . ఆయిల్ ఫామ్ పకృతి వైపరీత్యాలను సమర్థవంతంగా తట్టుకుంటుందన్నారు. అలాగే కోతులు అడవి పందులు బెడద ఉండదన్నారు. నేరుగా రైతుల నుండి కంపెనీవారు రైతులు పండించిన ఆయిల్ ఫామ్ గెలలను కొనుగోలు చేస్తారు . ఇతర పంటలతో పోలిస్తే ఖర్చు పోను ఎకరాకు నికరంగా ఒక లక్ష రూపాయలు పైగా ఆదాయం మిగులుతుంది .అలాగే జిల్లా ఉద్యాన అధికారి ఐ వెంకట్రావు గారు మాట్లాడుతూ జిల్లాలోని ఎనిమిది మండలాల్లో ఆయిల్ పామ్ సాగు చేస్తుందని గుర్తించడం జరిగింది. దీనిలో భాగంగా నాదెండ్ల మండలంలోని నాదెండ్ల గ్రామంలో మెగా ప్లాంటేషన్ డ్రైవ్ లో భాగంగా 5 ఎకరాలు ఈరోజు ప్లాంటేషన్ చేయడం జరిగిందన్నారు అలాగే ఆయిల్ ఫామ్ సాగు మరియు రాయతీ గురించి వివరించడం జరిగింది. ఆయిల్ ఫామ్ మొక్కలు ఖరీదు పై 100% రాయితీతో ఒక హెక్టార్ కి 150 మొక్కలు చొప్పున విదేశీ మొక్కలకు 193 రూపాయలు దేశీ మొక్కలైతే 133 రూపాయిలు చొప్పున 29వేల రూపాయలు రాయితీ ఇవ్వడం జరుగుతుంది. సాగు ప్రోత్సాహంలో భాగంగా హెక్టార్కు 50% రాయితీపై నాలుగు సంవత్సరాలుగాను 21000 మించకుండా రాయితీ ఇవ్వబడుతుందన్నారు .అలాగే అంతర పంట సాగుకు నాలుగు సంవత్సరాలుగాను 21000 రాయితీ ఇవ్వబడును. బిందు సేద్యం ద్వారా కూడా ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు నియమ నిబంధన ప్రకారము ఆయిల్ ఫామ్ సాగు చేసుకున్న రైతులకు డ్రిప్ ఇరిగేషన్ పెట్టుకోవాలని సూచించారు. రైతులు ఖచ్చితంగా నీటి సదుపాయం ఉండి, బోర్వెల్ సదుపాయం ఉండి , ఎండ్ల కాలంలో కూడా నీరు ఉండేటట్లు అయితే రైతులు. ఆయిల్ పామ్ సాగు చేసుకోవాల్సిందిగా కోరడమైనది . పంట యొక్క మెలుకువలు మరియు యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు . అలాగే ఈ కార్యక్రమములో ఉద్యాన శాఖ ద్వారా అమలు కాబడుతునా పథకాలు వాటి రాయితీ వివరాలు గురించి రైతులకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాదెండ్ల పి ఎ సి ఎస్ అధ్యక్షులు నలమోతు హరిబాబు ,ఉద్యాన శాఖ జిల్లా అధికారి ఐ వెంకట్రావు గోద్రెజ్ కంపెనీ డీజీఎ శ్యామ్ , చిలకలూరిపేట ఉద్యాన శాఖ అధికారి శ్రీ లక్ష్మి మరియు నాదెండ్ల మండల ఆర్ ఎస్ కె సిబ్బంది మరియు నాదెండ్ల గ్రామ రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుని పర్యట న విజయవంతం చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి**





అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పి. మాధవ్ సెప్టెంబర్ రెండో తేదీన పశ్చిమగోదావరి జిల్లా పర్యటనకు రానున్నారని ఈ పర్యటన విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షురాలు ఐనంపూడి శ్రీదేవి పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెం పట్టణంలోని కిరాణా మర్చంట్ భవనంలో శనివారం నిర్వహించిన బిజెపి పట్టణ కార్యకర్తల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. సమావేశానికి పట్టణ అధ్యక్షులు దువ్వ శ్రీను అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం కు రాష్ట్రంలోనే ప్రత్యేక గుర్తింపు ఉందని దానిలో భాగంగానే పార్టీ సీనియర్ నాయకురాలు భోగిరెడ్డి ఆదిలక్ష్మి కీ రాష్ట్ర కార్యదర్శి పదవి లభించిందన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా ఆదిలక్ష్మి ఎంపిక పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎదిగిన నిబద్ధత గల వ్యక్తి మాధవ్ అని అన్నారు. నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలు ఉన్న జిల్లా పశ్చిమగోదావరి అని ప్రశంసించారు. తాడేపల్లిగూడెం నియోజక వర్గం బిజెపి కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ 25వ తేదీ సోమవారం పెంటపాడు మండలం వెస్ట్ విప్పర్రు సొసైటీ అధ్యక్షునిగా బిజెపి చెందిన అమ్మిరాజు ప్రమాణస్వీకారం చేస్తున్నారని దానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ హాజరవుతారని చెప్పారు. అనంతరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆయనకు సన్మానం ఏర్పాటు చేశామని ఈ కార్యక్రమాలకు కార్యకర్తలను అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. బిజెపి జాతీయ కౌన్సిల్ సభ్యులు కర్రీ ప్రభాకర్ బాలాజీ మాట్లాడుతూ పార్టీ పంచ సూత్రాలను వివరించారు. రాష్ట్ర కార్యదర్శి ఆదిలక్ష్మి మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇచ్చిన పదవికి పూర్తి న్యాయం చేస్తానని పార్టీ అభివృద్ధికి పాడుతానని అన్నారు. సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, కోట రాంబాబు, జిల్లా కార్యదర్శి దత్తు ప్రసాద్, ఓ బి సి మోర్చా పట్టణ ఇన్చార్జి పుల్లాజీ, గట్టెం మాణిక్యాలరావు, రామ గాని సత్యనారాయణ, పాటే నాగేశ్వరరావు, కొండపల్లి నగేష్ పాల్గొన్నారు.

# డైరీ పార్లర్ ప్రారంభం



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం పట్టణం వీకర్స్ కాలనీ బాపూజీ పుంత లో ఏర్పాటు చేసిన డైరీ పార్లర్ ను శనివారం పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు గుండు మొగుల పద్మప్రియ ప్రారంభించారు. ఈ పార్లర్ ఏర్పాటుకు కెనరా బ్యాంకు పిఎం ఎఫ్ఎంఈ ద్వారా 10 లక్షల రూపాయలు రుణంగా మంజూరు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం సుధాకర్ రావు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి ఉద్యమానికి తీరని లోటు

**గాలి చంద్ర సిపిఐ జిల్లా కార్యదర్శి**




అక్షరవిజేత,బద్వేల్/నెల్లూరు బ్యూరో : ప్రజా ఉద్యమ నేత సురవరం సుధాకర్ రెడ్డి మృతి ఉద్యమానికి తీరని లోటు అని శనివారం స్థానిక బద్వేల్ పివిగుంట వద్ద ఏవి బర్దన్ నగర్ లో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మాట్లాడుతూ 1942లో జన్మించిన సురవరం తన జీవితాంతం కార్మికవర్గం మరియు అణగారిన వర్గాల పోరాటాలకు అంకితం చేశారు, 2012 నుండి 2019 వరకు సిపిఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు మరియు లోక్సభలో రెండుసార్లు నల్గొండకు ప్రాతినిధ్యం వహించారు. ప్రజల కోసం జీవితాంతం పోరాడిన ఆయన, సిపిఐ వామపక్ష ఉద్యమం పట్ల తన వినయం, స్పష్టత, అచంచల నిబద్ధతకు గుర్తుండిపోతారు అన్నారు. తాను నమ్మిన సిద్ధాంతం కోసం, కమ్యూనిస్టు పార్టీ ఉన్నతి కోసం, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జీవిత చరమాంకం వరకు ఆయన శ్రమించారు. 2012 నుండి 2019 వరకు సీపీఐ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి వీరశేఖర్, కేసి బాదుల్లా పి బాలు కే మునయ్య ఇమ్మానియేల్ పివి రమణ విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యం శోభ రాణి



అక్షరవిజేత ,రామకుప్పం: మండల పరిధిలోని బంధార్లపల్లి పంచాయతీ గడ్డురు గ్రామానికి చెందిన శివశోభారాణి మాదిగ కులానికి చెందిన ఆమె ఇంట్లోనే ఉండి ఎంతో కష్టపడి పేద కుటుంబం అయినప్పటికీ ఆర్థికంగా చాలా ఇబ్బందులు ఎదుర్కొని ఏమాత్రం పట్టు వదలకుండా అనుకున్నది సాధించింది డీఎస్సీ నందు జిల్లా ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా ఎంపికయ్యారు ఈ సందర్భంగా శివ శోభరాణి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు

## ముఖ్యమంత్రి చంద్రబాబు ను మర్యాదపూర్వకంగా కలిసిన ప్రభుత్వ విప్ దివ్య...



అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ప్రభుత్వ విఫ్ యనమల దివ్య మర్యాద పూర్వకంగా కలిశారు.జిల్లా నాయకులతో హెలిపాడ్ వద్ద సీఎం కు స్వాగతం పలికిన యనమల దివ్య అనంతరం చంద్రబాబు కు జ్ఞాపికను అందజేసారు.ఇదే సమయంలో తుని నియోజకవర్గ అభివృద్ధి పనులకు సంబంధించి ఆమె సీఎం కు వినతి పత్రం అందజేశారు.ముఖ్యంగా నర్సింగ్ కాలేజ్, ఏరియా ఆసుపత్రిలో థైరాయిడ్ సెంటర్ మంజూరును కోరిన యనమల దివ్య రావికంపాడు, పాత కొట్టాం గ్రామాల్లో జూనియర్ కళాశాలల స్థాపన ఆవశ్యకతను వివరించి అనుమతులను కోరారు.తుని పట్టణాభివృద్ధి ప్రణాళికలపై కూడ యనమల దివ్య సీఎం దృష్టికి తీసుకెళ్లారు.

## స్వచ్ఛ్ ఆంధ్రు స్వర్ణాంధ్ర కార్యక్రమము...

**ఉప ముఖ్య అభివృద్ధి అధికారి జైరామ్.**




అక్షర విజేత కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం మండల ప్రజా పరిషత్ కోటనందూరు కార్యాలయం నందు స్వచ్ఛ్ ఆంధ్రబి స్వర్ణాంధ్ర కార్యక్రమము శనివారం నిర్వహించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రమైన నీరు త్రాగాలని తెలుపుతూ మండల పరిషత్ ఉపముఖ్య అభివృద్ధి అధికారి జై రామ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ని జైరామ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఎన్ ఆర్ ఈ జి ఈఎస్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు మరియు సిబ్బంది, మండల విద్యా అధికారి మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దోమల మందు పిచికారీని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి - సర్పంచ్ వెంకాయమ్మ




అక్షర విజేత / బుట్టాయగూడెం: బుట్టాయగూడెం పంచాయితీ పరిధిలో గల గ్రామాలలో మూడవ విడత మలాథియన్ పిచికారి కార్యక్రమంలో సర్పంచ్ తెల్లం వెంకాయమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా నియంత్రణే ధ్యేయంగా నిర్వహిస్తున్న దోమల మందు పిచికారిని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్ప్రేయింగ్ చేస్తున్న తీరును పరిశీలించి, ఇళ్లల్లో ఉన్న ఎన్ని గదులకు పిచికారి చేస్తున్నదీ గమనించారు.వర్షాలు ఎక్కువగా కురవడంతో గుంతలలో మరియు ఇంటి ఆవరణలో ఉన్న టైర్లు, తాగి పడేసిన కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలలో నీరు నిలువ ఉండి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని ఆమె తెలిపారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడమే కాక నిల్వ ఉన్న నీటిని ఎప్పటికప్పుడు శుభ్రపరచుకోవాలని సర్పంచ్ వెంకాయమ్మ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రతి శుక్రవారం డ్రై డే ను పాటించాలన్నారు. వర్షాలు ఎక్కువగా పడటం వల్ల భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ కాచి చల్లార్చిన నీటిని తాగాలని ఆమె కోరారు. దోమతెరలను విధిగా ఉపయోగించాలని, తద్వారా దోమ కాటు వల్ల వ్యాప్తి చెందే విష జ్వరాల నుంచి సురక్షితంగా బయటపడవచ్చునని సర్పంచ్ వెంకాయమ్మ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ నాగేంద్ర, బాలాజీ, రమేష్, రవీంద్రబాబు, ఆశ వర్కర్లు మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు యోగాను అలవర్చుకోవాలి

## జిల్లా న్యాయమూర్తి సికిందర్ భాషా



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో (అలంపురం): గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి దేశ స్థాయి ప్రపంచ స్థాయికి వెళ్ళిన యోగం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలని 11వ సహాయక జిల్లా సెషన్ జడ్జి సికిందర్ భాషా తెలిపారు. పెంటపాడు మండలం అలంపురంలో నిర్వహిస్తున్న యోగాసన ఛాంపియన్ షిప్ పోటీలు శనివారం మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి సికిందర్ భాషా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. వ్యక్తిగత విభాగంలో ట్రెడిషనల్ యోగాసన, ఫార్వార్డ్ బెండ్ ఇండివిడ్యువల్, బ్యాక్వర్డ్ బెండు ఇండివిడ్యువల్, ట్విస్టింగ్ ఇండివిడ్యువల్, ఆర్టిస్టిక్ యోగ విభాగాలలో పోటీలు నిర్వహించారు. ఐదు రకాల వయస్సు విభాగాలలో నిర్వహించిన పోటీలలో మహిళలకు పురుషులకు వేరువేరుగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 23 జిల్లాల నుంచి యోగ సాధకులు పాల్గొన్నారు. ఇప్పటివరకు యోగాసనాలలో ప్రతిభ కనబరిచిన 48 మంది విజేతలకు బంగారు, వెండి పతకాలను ప్రకటించారు. వీరందరికీ 11వ సహాయక జిల్లా మరియు సెషన్ జడ్జ్ షేక్ సికిందర్ భాష చేతుల మీదుగా ప్రశంస పత్రాలు జ్ఞాపికలు అందజేశారు. రాష్ట్ర అధ్యక్షురాలు రాధిక, సహాయ కార్యదర్శి వెంకటరమణ, కోశాధికారి మల్లికార్జున్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్, కాంపిటేషన్ మేనేజర్ కరిబండి రామకృష్ణ, నిర్వహణ డైరెక్టర్ రాఘవేంద్ర, అరా ఫౌండేషన్ ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు అపర్ణ ప్రసాద్, లయన్ ఎల్ ఐ సి త్రిమూర్తి, బాలగోపాల రామాంజనేయ రాజు, సుభద్ర, ద్వారంపూడి భాను ప్రసాద్, మల్లికార్జున రావు, సుజాత, నున్న నాగేశ్వరరావు, సూరిబాబు, ముత్యాల కృష్ణ, నరసింహారావు, వెంకటేశ్వర్లు, వై వెంకటేశ్వరరావు, మురళీకృష్ణ, తిరుపతి రాయి, త్రిమూర్తులు యోగా బృందం పాల్గొన్నారు.



# డ్రగ్స్ నుండి యువతరాన్ని కాపాడాలన్నదే లక్ష్యం!

**డ్రగ్స్ కేసులో పట్టుబడితే పది నుంచి 20 ఏళ్లు జైలు శిక్ష**

**డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై జైల్లోనూ అవగాహన తరగతులు**

**ఈగల్ ఎన్ఫోర్స్మెంట్ ఎస్పీ నగేష్ బాబు**

**డ్రగ్స్ వలన కలిగే దుష్ఫలితాలపై శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులకు అవగాహన**




అక్షర విజేత మంగళగిరి : యువతరాన్ని డ్రగ్స్ నుంచి కాపాడాలన్నదే తమ లక్ష్యం అని గుంటూరు ఈగల్ ఎస్పీ నగేష్ బాబు తెలిపారు. మంగళగిరి నగరంలోని శ్రీ చైతన్య కళాశాల విద్యార్థినీ, విద్యార్థులకు గంజాయి, డ్రగ్స్ వాడకం వలన కలిగే దుష్ఫలితాలపై మార్కండేయ పద్మశాలియ కళ్యాణ మండపం నందు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. డ్రగ్స్ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ముద్రించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈగల్ ఎస్పీ నగేష్ బాబు మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం వలన కలిగే దుష్ఫలితాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని ఇప్పటికే 8వేల అవగాహన శిబిరాలను నిర్వహించినట్లు చెప్పారు. సెంట్రల్ జైల్లోనూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డ్రగ్స్ వినియోగిస్తూ, సరఫరా చేస్తూ, పట్టుబడితే ఎన్డిపిఎస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఫలితంగా పది నుంచి 20 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉందని తెలిపారు. డ్రగ్స్ కేసుల్లో తరచూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. అవగాహన కార్యక్రమాలను నిర్వహించిన ఫలితంగా గతంతో పోల్చితే చాలావరకు డ్రగ్స్ వినియోగం తగ్గిందని ఆయన పేర్కొన్నారు. డ్రగ్స్ నుండి యువతను కాపాడేందుకు ఈగల్ ఎన్ఫోర్స్మెంట్ బలంగా పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి అనే లక్ష్యంలో భాగస్వాములు అవుతున్నట్లు చెప్పారు. ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ పేరుతోను పలు కార్యక్రమాలను నిర్వహించి యువతరాన్ని కాపాడాలని ముందుకెళ్తున్నామని తెలిపారు. నార్త్ సబ్ డివిజన్ డిఎస్పి మురళీకృష్ణ మాట్లాడుతూ, డ్రగ్స్ వాడకం వలన కలిగేదుష్ఫలితాలను విద్యార్థిని, విద్యార్థులకు వివరించి వారికున్న సందేహాలను నివృత్తి చేసినట్లు చెప్పారు. డ్రగ్స్ కు సంబంధించి ఫిర్యాదులు చేసేందుకు 1972 టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉందని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంగళగిరి పట్టణ ఎస్సై శ్రీహరి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దార్శనికనాయకుడు,మార్గదర్శకుడు... టంగుటూరి ప్రకాశం పంతులు....

## తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్:



అక్షరవిజేత,మర్రిపాడు/నెల్లూరు బ్యూరో: టంగుటూరి ప్రకాశం ఆంధ్రప్రదేశ్ తొలి ముఖ్యమంత్రి. ఆయన దార్శనిక నాయకుడు మరియు సమర్థుడైన నిర్వాహకుడు. ఆయన చురుకైన వ్యక్తిత్వం తెలుగు ప్రజల హృదయాల్లో శాశ్వత ఖ్యాతిని సంపాదించిపెట్టిందని గ్రామీణ ప్రజల అభివృద్ధికి కీలకమైన సంస్కరణలు చేపట్టారని మర్రిపాడు మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ అనిల్ కుమార్ యాదవ్ కొనియాడారు.శనివారం ఆగస్టు 23 వతేది టంగుటూరి ప్రకాశం పంతులు జయంతి సందర్బంగా మర్రిపాడు మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తమ రెవిన్యూ సిబ్బందితో కలిసి టంగుటూరి ప్రకాశం పంతులు చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పంజలి ఘటించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సామాజిక అభివృద్ధికి టంగుటూరి ఎనలేని కృషి చేశారని అనేక సంవత్సరాల ఆందోళనల తర్వాత, 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి టంగుటూరి మొదటి ముఖ్యమంత్రి అయ్యారని తెలిపారు . దార్శనిక నాయకుడిగా, ప్రజలకు విద్యనందించడం యొక్క ప్రాముఖ్యతను ఆయన అర్థం చేసుకున్నారు. కులం, మతం మరియు లింగంతో సంబంధం లేకుండా అందరికీ విద్య అందుబాటులో ఉండాలని ఆయన నమ్మాడు. ఆంధ్రాలోని రాయలసీమ ప్రాంతంలోని ప్రజల విద్యా అవసరాలను తీర్చడానికి, టంగుటూరి 1954లో తిరుపతిలో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని స్థాపించిన ఘనత ఆంధ్రకేసరి దేనని ఆంధ్రప్రదేశ్కు సమర్థుడైన నిర్వాహకుడని గ్రామీణాభివృద్ధి పట్ల ఉదారవాద దృక్పథంతో, టంగుటూరి ఎల్లప్పుడూ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని ధైర్యం ఆయనకు విస్తృత ప్రశంసలను తెచ్చిపెట్టాయని . ఆయన బహుముఖ వ్యక్తిత్వం కలిగి ఉన్నారని . ఆయన దేశం కోసం పోరాడిన సాహసోపేతమైన స్వాతంత్ర్య సమరయోధుడని ఈ సందర్బంగా తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తెలియజేసారు.

# ఏడేళ్ళ తర్వాత చైనా పర్యటనకు ప్రధాని మోదీ.. కీలక ఒప్పందం కుదుర్చుకునే ఛాన్స్!...




ఆగస్టు 31న జరిగే షాంఘై సహకార సంస్థ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ఇటీవలి కాలంలో, ముఖ్యంగా తూర్పు లడఖ్లో సరిహద్దు ఉద్రిక్తతల తరువాత, దెబ్బతిన్న భారతదేశం-చైనా సంబంధాలలో ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. రెండు రోజుల జపాన్ పర్యటన తర్వాత ప్రధాని మోదీ ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు చైనా నగరమైన టియాంజిన్లో పర్యటిస్తారు. ఆగస్టు 31న జరిగే షాంఘై సహకార సంస్థ వార్షిక శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్నారు. ఈ పర్యటన ఇటీవలి కాలంలో, ముఖ్యంగా తూర్పు లడఖ్లో సరిహద్దు ఉద్రిక్తతల తరువాత, దెబ్బతిన్న భారతదేశం-చైనా సంబంధాలలో ఒక కీలక మలుపుగా భావిస్తున్నారు. రెండు రోజుల జపాన్ పర్యటన తర్వాత ప్రధాని మోదీ ఆగస్టు 31 నుండి సెప్టెంబర్ 1 వరకు చైనా నగరమైన టియాంజిన్లో పర్యటిస్తారని విదేశాంగ మంత్రిత్వ శాఖ శుక్రవారం ప్రకటించింది. ఏడు సంవత్సరాల తర్వాత ప్రధాని నరేంద్ర మోదీ చైనాకు ఇది తొలి పర్యటన అవుతుంది. ప్రాంతీయ, ప్రపంచ గతిశీలత అభివృద్ధి చెందుతున్న సందర్భంలో ఈ పర్యటన ప్రాముఖ్యతను సంతరించుకుంది. భారతదేశం అమెరికా నుండి వాణిజ్య ఒత్తిడిని ఎదుర్కొంటున్న సమయంలో ప్రధాని మోదీ పర్యటన జరుగుతోంది. రష్యా చమురు భారత్ కొనుగోలును కొనసాగిస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేస్తూ అమెరికా భారత దిగుమతులపై భారీ సుంకాలను విధించింది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముఖ్యంగా అనేక భారతీయ వస్తువులపై సుంకాలను రెట్టింపు చేసి, వాటిని 50 శాతానికి పెంచారు. ఈ సవాళ్ల మధ్య, భారతదేశం వివిధ దేశాలతో కొత్త ఒప్పందాలను అనుసరించడం ద్వారా తన వాణిజ్య సంబంధాలను వైవిధ్యపరచడానికి చురుకుగా కృషి చేస్తోంది శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనడం ఈ ప్రాంతంలో భారతదేశం దౌత్యపరమైన చేరిక, ఆర్థిక వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్లగలదని భావిస్తున్నారు. మంగళవారం(ఆగస్టు 19) న్యూఢిల్లీలో చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యితో ప్రధాని మోదీ సమావేశమయ్యారు. ఈ సమావేశం గురించి వివరాలను పంచుకుంటూ, భారతదేశం-చైనా రెండూ తమ దౌత్య సంబంధాలను బలోపేతం చేసుకోవడానికి స్థిరమైన పురోగతి సాధిస్తున్నాయని ప్రధాని మోదీ అన్నారు. "విదేశాంగ మంత్రి వాంగ్ యిని కలవడం ఆనందంగా ఉంది. గత సంవత్సరం కజాన్లో అధ్యక్షుడు జిన్పింగ్తో సమావేశం నుండి, భారతదేశం-చైనా సంబంధాలు ఒకరి ఆసక్తులు, సున్నితత్వాలను గౌరవించడం ద్వారా స్థిరమైన పురోగతిని సాధించాయి. %ాజూ% శిఖరాగ్ర సమావేశం సందర్భంగా టియాంజిన్లో మా తదుపరి సమావేశం కోసం నేను ఎదురు చూస్తున్నాను. భారత్-చైనా మధ్య స్థిరమైన, ఊహించదగిన, నిర్మాణాత్మక సంబంధాలు ప్రాంతీయ, ప్రపంచ శాంతి, శ్రేయస్సుకు గణనీయంగా దోహదపడతాయి, "అని ఆయన సోషల్ మీడియా %శ%లో పోస్ట్ చేశారు.

# ఏపీ కేబినెట్ కీలక నిర్ణయాలు..మావోయిస్టుల కోసం ప్రత్యేక కోర్టు



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం అమరావతి సచివాలయంలో నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో పాటు వివిధ శాఖల మంత్రులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో 33 అజెండా అంశాలకు ఆమోదం లభించింది. 51వ సీఆర్డీఏ సమావేశం ప్రతిపాదించిన అంశాలకు మంత్రివర్గం ఆమోద ముద్ర వేసింది. రాజధాని పరిధిలోని 29 గ్రామాల్లో రూ.904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపింది. మావోయిస్టుల కేసుల విచారణ కోసం శ్రీకాకుళంలో ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు ఆమోద ముద్ర పడింది. ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ (4.0) 2025-30కి ఆమోదం తెలిపింది. పర్యాటక ప్రాజెక్టులకు.. ప్రభుత్వ భూముల కేటాయింపు మార్గదర్శకాలకు ఆమోదం లభించింది. వ్యవసాయ భూమిని వ్యవసాయేతర అవసరాల కోసం..మార్పు చేసే నాలా చట్ట రద్దుకు ఆమోద ముద్ర వేసింది.

ఆస్తికోసం అన్నతో బెడ్ షేర్ చేసుకున్న చెల్లి.. ప్రెగ్నెంట్ కావడంతో కోర్టు మెట్లెక్కిన పంచాయితీ!

గ్రామ, వార్డు సచివాలయాల్లో అవసరమైన సిబ్బంది కోసం డిప్యూటేషన్, ఔట్సోర్సింగ్ ప్రాతిపదికన 2,778 పోస్టుల భర్తీ చేయడానికి మంత్రి వర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అధికారిక భాష కమిషన్ పేరును 'మండలి వెంకట కృష్ణారావు అధికారిక భాష కమిషన్'గా మార్పునకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మద్యం ధరల నిర్ణయించే టెండర్ కమిటీకి ఆమోదం తెలిపింది. తోట వెంకటాచలం (కాకినాడ) లిఫ్ట్ ఇరిగేషన్ కాలువ అభివృద్ధి పనులకు, పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్ల చట్ట సవరణకు, కడప మైలవరంలో 250 మెగా వాట్ల సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటుకు ఆమోదం తెలుపుతూ నిర్ణయం తీసుకుంది. ఆదానీ సోలార్ ఎనర్జీ సంస్థకు 200.05 ఎకరాలు కేటాయించడానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. గుంటూరు టీడీపీ కార్యాలయ భూమి లీజు కాలపరిమితి పెంపునకు ఆమోదించింది.

తెలంగాణ రైతులకు శుభవార్త.. కొత్త పాస్బుక్ వచ్చిన వారందరికీ ఈ నెలలో రైతు బీమా

సాకేత్కు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం టెన్నిస్లో ప్రతిభ కనవరుస్తున్న ప్లేయర్ సాకేత్కు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇస్తూ మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. వీటితో పాటు చిత్తూరు సీహెచ్సీని 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి, 56 కొత్త పోస్టుల మంజూరు చేయాలన్న ప్రతిపాదనలకు ఓకే చెప్పింది. నాలా పన్ను 4 శాతంలో 70 శాతం స్థానిక సంస్థలకు, 30 శాతం అథారిటీలకు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది.ఏపీ యాచక నిరోధక చట్టసవరణ ముసాయిదా బిల్లును కూడా ఆమోదించింది.

# మహిళల కోసం విశ్రాంతి గదులు



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: వివిధ పనుల మీద పట్టణానికి వచ్చే మహిళలకు, చిన్నపిల్లల తల్లులకు విశ్రాంతి గదులు, పింక్ టాయిలెట్స్ నిర్మిస్తున్నట్లు తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు తెలిపారు. పట్టణ రెవెన్యూ కార్యాలయ ఆవరణలో అన్నా క్యాంటీన్ కు సమీపంలో నిర్మాణం చేస్తామన్నారు.స్థల సేకరణ నిమిత్తం ఎమ్మార్వో సునీల్ కుమార్ తో సంప్రదించామని చెప్పారు. నిర్మాణ స్థలాన్ని కమిషన్ తో కలిసి ఎమ్మార్వో పరిశీలించారు. రెవెన్యూ కార్యాలయం ఆవరణలో పలు ప్రభుత్వ కార్యాలయాలు ఉండడం తోపాటు సమీపంలోనే బస్ స్టాప్, బ్యాంకులు, హోటల్స్ కూడా ఉండడంతో వివిధ పనుల మీద వచ్చే మహిళలు తమ అవసరాలను తీర్చుకునేందుకు, చంటి పిల్లల తల్లులు పిల్లలకు పాలిచ్చేందుకు అనువుగా ఒక హాలు రెండు గదులు ఐదు మరుగుదొడ్లు నిర్మిస్తున్నామని కమిషనర్ చెప్పారు. పట్టణ సర్వే యర్ రౌతు రామకృష్ణ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

# నేడు పెంటకోటలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న

## హెూం మంత్రి అనిత



అక్షర విజేత నక్కపల్లి, పాయకరావుపేట : మండలంలోని పెంటకోటలో రూ.2.75 కోట్ల విలువ కాగల పలు అభివృద్ధి పనులను రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదివారం సాయంత్రం ప్రారంభిస్తారని మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్, ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలబాబు లు ఒక ప్రకటనలో తెలియ చేశారు. పెంటకోట గ్రామంలో 75 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లు, డ్రెయిన్లు,కల్వర్టుసహా కేంద్ర ప్రభుత్వ గ్రాంటు ద్వారా మత్సకారులకు అన్ని విధాల ఉపయోగపడేందుకు వీలుగా 2 కోట్ల రూపాయలతో నిర్మించిన కమ్యూనిటీ హాలు ను హెూంమంత్రి వంగలపూడి అనిత ప్రారంభిస్తారని మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్ తెలిపారు.ఈ కార్యక్రమానికి టిడిపి శ్రేణులు సహా కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు,బూత్ ఇంచార్జులు, యూనిట్ ఇన్చార్జిలు, తెలుగు యువత సహా తెలుగు మహిళలు విధిగా హాజరు కావాలని మండల టిడిపి అధ్యక్షులు చించలపు ప్రదీప్, ఆ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ళ వరహాలబాబు లు విజ్ఞప్తి చేశారు.

# సత్యసాయి మంచినీటి కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి - మొడియం నాగమణి

**రెండో రోజు కార్మికుల నిరసనకు మద్దతు తెలిపిన సీఐటీయూ మరియు సిపిఎం నాయకులు.**



అక్షర విజేత / బుట్టాయగూడెం: 11నెలల వేతన బకాయిలు తక్షణమే ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వట్టినం(కన్నాపురం అడ్డరోడ్డు)వద్ద శ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్, వర్కర్స్ బకాయి వేతనాలు కోసం చేపట్టిన నిరసన కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొడియం నాగమణి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం రామకృష్ణ, పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్ లు బృందం వారికీ మద్దత్తు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమ గోదావరి 17మండలాల్లో 200గ్రామాలలో సుమారు 6లక్షల మంది ప్రజలు సురక్షిత మంచినీటిని సద్వినియోగం చేసుకుంటున్నారని గుర్తు చేశారు.ఈ పథకంలో 18ఏళ్లుగా 110 మంది కార్మికులు పనిచేస్తున్నా కార్మికుల సంక్షేమం ఈ పాలకులకు పట్టడం లేదని విమర్శలు చేశారు.11నెలల వేతనాలు బకాయిలు ఉంటే కార్మికులు కుటుంబాలు ఎలా గడుస్తాయని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సుదీర్ఘ కాలంగా ఈ పథకంలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వాలు ఉద్యోగ భద్రత,ఇన్సూరెన్స్,ఈఎస్ఐ,పి ఎఫ్,వంటి సదుపాయాలు నేటికీ కల్పించకపోవడం బాధాకరం అన్నారు.ఎన్నికలకు ముందు శ్రీసత్య సాయి డ్రింకింగ్ వాటర్ ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న కార్మికులను దత్తత తీసుకుంటామని చెప్పి అధికారంలోకి వచ్చి సంవత్సరం పైబడిన కార్మికులను గాలికి వదిలేయడం ఈ కూటమి ప్రభుత్వంకు తగదని అన్నారు.బకాయి వేతనాలు కోసం నిరసన చేస్తున్న కార్మికులతో ప్రభుత్వం,అధికారులు తక్షణమే చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. లేని పక్షంలో కలసి వచ్చే సంఘాలు,ప్రజానీకంతో కార్మికులకు అండగా ఉంటామని తెలిపారు.అనంతరం దీక్షా శిబిరం నుంచి పోలవరం ఏటిగట్టు సెంటర్ వరకు మోటార్ సైకిల్ ర్యాలీ అనంతరం మానవహారం చేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు జి శివ సత్యనారాయణ, సెక్రటరీ ఎ సత్యనారాయణ,వైస్ ప్రెసిడెంట్ బొంత ప్రసాద్,ఉప కార్యదర్శి యం శ్రీనివాస్,సి హెచ్ పోసిబాబు తదితరులు పాల్గొన్నారు.



# డీజే లు పెట్టి పెద్దగా సౌండ్ లు పెడితే కఠిన చర్యలు తప్పవు



**ట్రాఫిక్కుకు అంతరాయం కలిగించవద్దు**

**ప్రతి ఒక్కరూ అనుమతి తప్పనిసరి.**

**మద్యం సేవించి అల్లర్లకు దిగిన ప్రజలకు అసౌకర్యం కలిగించిన ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు**

**వినాయక చవితి వేడుకలకు తీసుకోవలసిన జాగ్రత్తలపై నిడమర్రు గ్రామంలో అవగాహన**

**మంగళగిరి గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్**

అక్షర విజేత మంగళగిరి: వినాయక చవితి పర్వదినం సందర్భంగా డీజేలు ఏర్పాటు చేసేందుకు అనుమతి లేదని మంగళగిరి గ్రామీణ పోలీస్ లు తెలిపారు. వినాయక చవితి పర్వదినం వేడుకల నిర్వహణకు సంబంధించి ముందస్తు జాగ్రత్త చర్యలో భాగంగా శనివారం మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామీణ ఎస్సై చిరుమామిళ్ల వెంకట్ మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా ఏర్పాటుచేసిన పందిళ్ళ వద్ద ఆలయాల్లో పూజా కార్యక్రమాలను సకాలంలో ఏర్పాటు చేసుకొని త్వరగా ముగించుకోవాలని ఆయన తెలిపారు. లౌడ్ స్పీకర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించవద్దని అన్నారు. వినాయక చవితి పర్వదినం తరువాత జరిగే నిమజ్జన కార్యక్రమంలో పోలీసుల నిబంధనాలను పాటించాలని తెలిపారు. బాణాసంచా పేల్చేందుకు అనుమతి లేదని ఆయన పేర్కొన్నారు. మద్యం సేవించి అల్లర్లకు దిగిన ప్రజలకు అసౌకర్యాన్ని కలిగించిన ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని తేల్చి చెప్పారు. ప్రజలు తమ పరిధిలో ఏమైనా అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకుంటే తమకు సమాచారం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత, గ్రామంలో శాంతిభద్రతలు కాపాడడం అందరికీ బాధ్యత అని పేర్కొన్నారు. పోలీసులు సూచించిన నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# చర్చి నిర్మాణానికి ఆర్థిక సాయం



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: తాడేపల్లిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన స్థానిక ప్రజలు సుమారు 50 మంది శనివారం వైసిపి రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షులు మాజీ అప్పడ వైస్ చైర్మన్ వడ్డీ రఘురాం నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు గ్రామం లోని చర్చ్ (రక్షణ సైన్యం)నిర్మాణానికి సహకారం కోరగా రఘురామ్ నాయుడు స్పందించి ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా రఘురాం నాయుడు మాట్లాడుతూ భవిష్యత్తు లో ఏ సహాయం కావలసిన నా సహకారం ఎల్లపుడు ఉంటుంది అని హామీ ఇచ్చారు. రామన్నగూడెం ప్రజలు రఘురాం నాయుడు శాలువతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈ విషయాలు తెలుసుకోకుండానే క్రెడిట్ కార్డ్ వాడుతున్నారా.. ఇబ్బందులను ఏరికోరి తెచ్చుకున్నట్లే..

క్రెడిట్ కార్డ్ మోసాలు పెరిగిపోతున్నాయి. ప్రతిరోజూ ఈ మోసానికి సంబంధించిన వార్తలు వింటుంటాం. ఇటీవల ఎస్బీఐ కస్టమర్లకు సంబంధించి ఒక పెద్ద మోసం వెలుగులోకి వచ్చింది. ఈ స్కామ్‌తో కస్టమర్లు రూ. 2.6 కోట్లు నష్టపోయారు. కాబట్టి క్రెడిట్ కార్డు వాడేవారు కొన్ని విషయాలు తప్పక తెలుసుకోవాలి..క్రెడిట్ కార్డు మోసాలు ఈ మధ్య కాలంలో అంతకంతకూ పెరుగుతున్నాయి. ఇటీవల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్లను ఓ ముఠా టార్గెట్ చేసి కోట్లు కొల్లగొట్టిన ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ మోసంలో సుమారు 350 మంది రూ. 2.6 కోట్ల వరకు నష్టపోయారు. ఈ కేసులో ఆరు నెలల తర్వాత పోలీసులు 18 మందిని అరెస్టు చేశారు. ఇందులో కాల్ సెంటర్ ఉద్యోగులు, ప్రాంతీయ ఏజెంట్లు, సిమ్ కార్డు ప్రొవైడర్లు, క్రిప్టోకరెన్సీ వినియోగదారులు వంటి అనేకమంది ఉన్నారు. ఈ మోసగాళ్ల ఉచ్చులో పడకుండా, అప్రమత్తంగా ఉండటం చాలా అవసరం. ఈ నేపథ్యంలో క్రెడిట్ కార్డ్ మోసాల నుండి మిమ్మల్ని మీరు ఎలా రక్షించుకోవచ్చో కొన్ని ముఖ్యమైన విషయాలు తెలుసుకుందాం.ఎవరికీ చెప్పొద్దు:మీ క్రెడిట్ కార్డ్ ఓటీపీ, సీవీవీ, పిన్ లేదా పాస్‌వర్డ్ వంటి సున్నితమైన సమాచారాన్ని ఎవరికీ చెప్పకండి. బ్యాంక్ అధికారినంటూ మీకు ఎవరైనా మీకు కాల్ చేసినా లేదా మెసేజ్ చేసినా మీ సమాచారాన్ని పంచుకోవడం చాలా ప్రమాదకరం. గుర్తుంచుకోండి, ఏ బ్యాంకూ మీకు కాల్ చేసి ఇలాంటి సమాచారం అడగదు.బ్యాంక్ కాల్స్:మీకు బ్యాంక్ నుండి ఏదైనా కాల్ వచ్చి, వారు సమాచారం అడిగితే, ముందుగా వారి గుర్తింపును సరిచూసుకోండి. దీని కోసం మీరు అధికారిక బ్యాంక్ వెబ్‌సైట్ లేదా కస్టమర్ కేర్ నంబర్‌కు కాల్ చేసి నిర్ధారించుకోవచ్చు. అనుమానాస్పద కాల్‌లను ఎప్పుడూ నమ్మవద్దు.లావాదేవీలపై అలర్ట్ :మీ బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డ్ లావాదేవీలపై నిరంతరం దృష్టి పెట్టండి. మీ మొబైల్‌లో లావాదేవీ హెచ్చరికలను సెట్ చేసుకోండి. తద్వారా ఏదైనా అనధికార లావాదేవీ జరిగితే మీకు వెంటనే తెలుస్తుంది. ఏదైనా అనుమానాస్పద లావాదేవీ కనిపిస్తే, వెంటనే మీ బ్యాంకుకు, పోలీసులకు తెలియజేయండి.డిజిటల్ సేఫ్టీ:బ్యాంకింగ్ లేదా డబ్బు సంబంధిత లావాదేవీలు చేసేటప్పుడు పబ్లిక్ వైఫైని ఉపయోగించవద్దు. మీ మొబైల్,



బ్యాంకింగ్ యాప్‌లను ఎల్లప్పుడూ అప్డేట్ చేస్తూ ఉండండి. గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆప్‌స్టోర్ నుండి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోండి. వాట్సాప్ లేదా ఇమెయిల్‌లో వచ్చే అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దు.తక్షణ చర్య :ఒకవేళ మీరు ఏదైనా మోసం జరిగిందని అనుమానిస్తే, వెంటనే మీ క్రెడిట్ కార్డును బ్లాక్ చేయండి. తర్వాత వెంటనే మీ బ్యాంకుకు తెలియజేయండి. పోలీసులకు ఫిర్యాదు చేయండి. మీరు నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చు. త్వరితగతిన చర్య తీసుకోవడం వలన మీ నష్టాలను తగ్గించుకోవచ్చు. ఈ జాగ్రత్తలు పాటించడం ద్వారా మీరు ఆర్థిక మోసాల నుండి మిమ్మల్ని మీరు సులభంగా రక్షించుకోవచ్చు. అవగాహనతో ఉండటమే మోసగాళ్లను ఎదుర్కొనే మొదటి అడుగు.

# వార్నీ ఇదెక్కడి విడ్డూరం రైలు పట్టాల నడుమ ఈ నీలిరంగు గుర్తులేంటి..? అసలు సంగతి ఏంటంటే

ఈ నీలిరంగు సోలార్ ప్యానెల్‌ల ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది ప్రజలలో ఉత్సుకతను రేకెత్తించింది. రైల్వే ట్రాక్‌ల మధ్య ఈ ప్యానెల్‌లను ఎందుకు ఏర్పాటు చేశారనే ప్రశ్న సామాన్యులలోనూ తలెత్తింది. చాలా చోట్ల వీటిని చూసిన ప్రజలు ఆశ్చర్యపోతున్నారు... పూర్తి వివరాల్లోకి వెళితే...వార్నీ ఇదెక్కడి విడ్డూరం... రైలు పట్టాల నడుమ ఈ నీలిరంగు గుర్తులేంటి..? అసలు సంగతి ఏంటంటే...భారత రైల్వే చరిత్రలో తొలిసారిగా రైల్వే ట్రాక్‌ల మధ్య సోలార్ ప్యానెల్‌లను ఏర్పాటు చేయడం ద్వారా చారిత్రాత్మక ఘనత సాధించింది. ఈ నీలిరంగు సోలార్ ప్యానెల్‌ల ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇది ప్రజలలో ఉత్సుకతను రేకెత్తించింది. రైల్వే ట్రాక్‌ల మధ్య ఈ ప్యానెల్‌లను ఎందుకు ఏర్పాటు చేశారనే ప్రశ్న సామాన్యులలోనూ తలెత్తింది. పూర్తి వివరాల్లోకి వెళితే%ొరైల్వే శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం, ఈ సోలార్ ప్యానెల్ వ్యవస్థలో మొత్తం 28 ప్యానెల్‌లను ఏర్పాటు చేశారు. మొత్తం సామర్థ్యం 15 కిలోవాట్లు. రైల్వే మంత్రిత్వ శాఖ తన అధికారిక ఖాతాలో పోస్ట్ చేయడం ద్వారా ఈ ప్రాజెక్ట్ గురించి తెలిసింది. ఈ సౌర ఫలకాలు రైల్వేల విద్యుత్ అవసరాలను తీర్చడంలో సహాయపడటం లక్ష్యంగా పనిచేస్తాయి. స్వచ్ఛమైన శక్తి వినియోగాన్ని ప్రోత్సహించాలనే భారతదేశ ఆత్మనిర్భర్ భారత్ కలలో ఇది కూడా ఒక భాగం.భారతదేశం సోలార్ ప్యానెల్ తయారీ రంగంలో కూడా రికార్డు సాధించింది. భారతదేశం యాక్సెప్టెడ్ లిస్ట్ ఆఫ్ మోడల్స్ అండ్ మాన్యుఫ్యాక్చరర్స్ (%ూూవీవీ%) కింద 100 %+ఔ% సోలార్ ప్యానెల్ తయారీ సామర్థ్యాన్ని సాధించింది. దేశ సౌరశక్తి తయారీ వ్యవస్థను బలోపేతం చేయడంలో, క్లీన్ ఎనర్జీని ఉపయోగించాలనే ప్రపంచ లక్ష్యాన్ని సాధించడంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు.రాత్రిపూట అస్సలు నిద్ర పట్టడం లేదా..? ఈ ఆకులు తినండి సమస్య పరార్2014లో కేవలం 2.3 గా ఉన్న దేశ సోలార్ ప్యానెల్ తయారీ సామర్థ్యం ఇప్పుడు 100 కి పెరిగిందని, ఇది



దేశం సాధించిన అద్భుతమైన పురోగతిని చూపిస్తుందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఒక ఎక్స్-పోస్ట్ ప్రకటనలో ఈ విజయాన్ని ప్రశంసించారు. ఈ విజయానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దార్శనిక నాయకత్వం, తయారీని పెంచిన పథకం వంటి కార్యక్రమాలు కారణమని ఆయన అన్నారు.ఈ రెండు విజయాలు భారతదేశ స్వచ్ఛ ఇంధన రంగంలో, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం వైపు ప్రయాణంలో ముఖ్యమైన మైలురాళ్ళుగా అభివర్ణించారు. రైల్వేల ఈ వినూత్న ప్రాజెక్ట్, సౌరశక్తి రంగంలో సాధించిన విజయం దేశం స్థిరమైన భవిష్యత్తుకు ఒక మార్గదర్శిగా నిలుస్తాయి.

# ఇదేందిరా నాయనా.. ఈ ఖాతాలో డబ్బులు డిపాజిట్ చేసినా ఆదాయపు పన్ను శాఖ నోటీసు

ఈ సమస్య గృహిణులు లేదా వృద్ధులకు మాత్రమే కాకుండా ప్రతి ఉమ్మడి ఖాతాదారునికి కూడా వర్తిస్తుంది. రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తం జమ అయినప్పుడల్లా అది అందరి పేర్లలో నమోదు అవుతుంది. అందుకే..ఉమ్మడి బ్యాంకు ఖాతాలపై ఆదాయపు పన్ను శాఖ కొత్త నిబంధన ఖాతాదారులకు ఇబ్బందులను కలిగిస్తోంది. ఉమ్మడి ఖాతాలో రూ. 10 లక్షల కంటే ఎక్కువ మొత్తం జమ చేస్తే దాని నివేదిక అన్ని ఖాతాదారుల పాన్‌లో నమోదు చేస్తారు. అటువంటి పరిస్థితిలో సొంత ఆదాయం లేని గృహిణులు లేదా వృద్ధులు కూడా పన్ను నోటీసు పరిధిలోకి రావచ్చు.ఇది కూడా చదవండి: %+శీశ్రీస ౹ాతీఱఎవ%: మహిళలకు షాక్.. కొన్ని గంటల వ్యవధిలోనే భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలురూల్ 114%జు%: ఉమ్మడి బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్న వ్యక్తులు ఇప్పుడు కొత్త నియమం కారణంగా ఇబ్బందులను ఎదుర్కోవలసి రావచ్చు. ఆదాయపు పన్ను శాఖ రూల్ 114%జు%(2) ప్రకారం.. ఉమ్మడి ఖాతాలో రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తాన్ని జమ చేస్తే ఈ మొత్తం సమాచారం అన్ని ఖాతాదారుల పాన్‌లో కనిపిస్తుంది. డబ్బును ఒకే వ్యక్తి జమ చేసినప్పటికీ నోటీసు అందుకోవచ్చు. దీని కారణంగా చాలా సార్లు లావాదేవీలు ఎటువంటి ఆదాయం లేని వ్యక్తుల పేరుతో నమోదు అవుతాయి. అలాగే వారికి పన్ను నోటీసు రావచ్చు.ఈ నియమం ప్రకారం బ్యాంకులు, పోస్టాఫీసులు, ఇతర ఆర్థిక సంస్థలు రూ. 10 లక్షలకు పైగా డిపాజిట్లు లేదా పెట్టుబడులను పన్ను శాఖకు నివేదించాలి. ప్రత్యేక విషయం ఏమిటంటే ఖాతాదారులందరి పాన్‌పై రిపోర్టింగ్ జరుగుతుంది. అంటే భార్యాభర్తలకు ఉమ్మడి ఖాతా ఉండి భర్త మాత్రమే డబ్బు జమ చేస్తే భార్య పాన్‌లో కూడా అదే మొత్తం కనిపిస్తుంది.ఎలాంటి సమస్యలు తలెత్తవచ్చు?ఎక్కువగా వృద్ధులు, గృహిణులు లేదా సొంత ఆదాయం లేని వ్యక్తులు, కానీ సౌలభ్యం కోసం ఉమ్మడి ఖాతాలో వారి పేరు జోడించిన వారు ఎక్కువగా ప్రభావితమవుతున్నారు. అటువంటి వ్యక్తుల పాన్‌లో అధిక విలువ లావాదేవీలు కనిపించడం ప్రారంభిస్తాయి. అయితే వాస్తవానికి వారు ఎటువంటి పెట్టుబడి లేదా డిపాజిట్ చేయలేదు. ఫలితంగా పన్ను శాఖ వారి నుండి కూడా సమాధానాలు




కోరవచ్చు.పరిష్కారం ఏమిటి?ప్రస్తుతం నిజమైన పెట్టుబడి ఎవరు చేశారో స్వయంచాలకంగా గుర్తించగల వ్యవస్థ ఆ శాఖ వద్ద లేదు. ఈ కారణంగా ప్రతి ఖాతాదారుడు తన వార్షిక సమాచారాన్ని అంటే %ూ×ూ%ని తనిఖీ చేసుకోవాలి. మీ పేరులో సమాచారం తప్పుగా కనిపిస్తే అది మరొక పాన్‌కు సంబంధించినదని చెప్పడం ద్వారా అభిప్రాయాన్ని ఇవ్వవచ్చు. అలాగే సంబంధిత పత్రాలను సురక్షితంగా ఉంచడం కూడా ముఖ్యం. తద్వారా అవసరమైనప్పుడు వాటిని శాఖకు చూపించవచ్చు.ఈ నియమం ఎవరికి వర్తిస్తుంది?ఈ సమస్య గృహిణులు లేదా వృద్ధులకు మాత్రమే కాకుండా ప్రతి ఉమ్మడి ఖాతాదారునికి కూడా వర్తిస్తుంది. రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తం జమ అయినప్పుడల్లా అది అందరి పేర్లలో నమోదు అవుతుంది. అందుకే చురుకుగా తనిఖీ చేయడం, సరైన అభిప్రాయాన్ని ఇవ్వడం, అవసరమైతే కూడా దాఖలు చేయడం మంచిది.


# ఐదేళ్ల కిందట బ్యాన్ అయిన టిక్‌టాక్ భారత్‌లోకి మళ్లీ వస్తుందా?

%ఱఅనిఎశీన%: టిక్‌టాక్ వెబ్‌సైట్ ప్రస్తుతం చాలా మందికి అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. అందులోని లింక్‌లు ఓపెన్ కావడం లేదని చాలామంది చెబుతున్నారు. టిక్‌టాక్‌పై నిషేధం అధికారికంగా ఎత్తివేస్తుందా? లేదా ఏదైనా సాంకేతిక లోపం వల్ల ఇది జరుగుతుందా అనేది స్పష్టత లేదు..భారతదేశంలో ఐదేళ్ల క్రితం నిషేధించిన టిక్‌టాక్ ఇప్పుడు తిరిగి వస్తున్నట్లు కనిపిస్తోంది. 2020 వరకు భారతదేశంలో నంబర్ వన్ షార్ట్ వీడియో ప్లాట్‌ఫామ్‌గా ఉన్న చైనాకు చెందిన టిక్‌టాక్ వెబ్‌సైట్ ఇప్పుడు భారతదేశంలో చాలా చోట్ల తెరవడానికి అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే టిక్‌టాక్ యాప్ స్వయంగా అందుబాటులోకి రాలేదు. టిక్‌టాక్ వెబ్‌సైట్ మాత్రమే ఓపెన్ అవుతున్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ప్రభుత్వం లేదా టిక్‌టాక్ నుండి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు.ఇది కూడా చదవండి: %ఔూంష్ట్రఱఅస్త్ర ౹ాశీషఎవతీ చీఱతీఎఖ%: ఒకప్పుడు దేశాన్ని ఏలిన 'నిర్మా' ఇప్పుడు ఏమైపోయింది..? ఒక తప్పు వల్ల కనుమరుగుటిక్‌టాక్ అనేది చిన్న వీడియోలకు ప్రసిద్ధి చెందింది. చైనీస్ కంపెనీ బైటెన్స్ యాజమాన్యంలోని టిక్‌టాక్, చైనాలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అతి తక్కువ సమయంలోనే ప్రజాదరణ పొందింది. 2020లో భారతదేశంలో 200 మిలియన్లకు పైగా ప్రజలు టిక్‌టాక్ క్రియాశీల వినియోగదారులుగా ఉన్నారు. అయితే 2020లో గల్వాన్ లోయలో చైనా సైనికులు, భారత సైనికుల మధ్య జరిగిన ఘర్షణ తర్వాత టిక్‌టాక్‌తో సహా అనేక చైనీస్ యాప్‌లను భారతదేశం నిషేధించింది. గత ఐదు సంవత్సరాలలో టిక్‌టాక్ స్థానంలో ఇన్‌స్టా, షార్ట్స్ వచ్చాయి.ఇది కూడా చదవండి: %+శీశ్రీస౹ాతీఱఎవ ౹శీఋఎ%: రోజురోజుకు పతనమవుతున్న




బంగారం ధరలు.. ఎంత తగ్గిందో తెలుసా?టిక్‌టాక్ తిరిగి వస్తుందా?టిక్‌టాక్ వెబ్‌సైట్ ప్రస్తుతం చాలా మందికి అందుబాటులో ఉన్నట్లు తెలుస్తోంది. అందులోని లింక్‌లు ఓపెన్ కావడం లేదని చాలామంది చెబుతున్నారు. టిక్‌టాక్‌పై నిషేధం అధికారికంగా ఎత్తివేస్తుందా? లేదా ఏదైనా సాంకేతిక లోపం వల్ల ఇది జరుగుతుందా అనేది స్పష్టత లేదు. అయితే అమెరికా భారతదేశంపై 50% సుంకం విధించిన తర్వాత, భారతదేశం %-% చైనా మధ్య సంబంధాలు మరింత స్నేహపూర్వకంగా మారాయి. విదేశాంగ మంత్రి చైనాకు వెళ్లారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 31న చైనాను సందర్శించనున్నారు.అరుదైన భూమి ఖనిజాలపై చైనా తన ఆంక్షలను కూడా ఎత్తివేసింది. ఈ పరిణామాలన్నీ భారతదేశం %-% చైనా సాధారణ సంబంధాన్ని ప్రారంభించాయని సూచిస్తున్నాయి. చైనా యాప్‌లపై భారతదేశం తన నిషేధాన్ని ఎత్తివేసినా ఆశ్చర్యం లేదు. దీనిపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.ఇది కూడా చదవండి: మీరు రైలు ఎక్కబోతున్నారా? ముందు ఈ కొత్త రూల్స్ తెలుసుకోండి!ప్రభుత్వం ఏం చెబుతోంది?భారత ప్రభుత్వం టిక్‌టాక్‌ను అన్‌బ్లాక్ చేస్తూ ఎటువంటి ఉత్తర్వులు జారీ చేయలేదు. అలాంటి ఏదైనా ప్రకటనలు పూర్తిగా తప్పు అని కేంద్రం తెలిపింది. ఇలాంటి వార్తలు పుదారి పట్టివని ప్రభుత్వ వర్గాలు స్పష్టం చేశాయి. టిక్‌టాక్ వెబ్‌సైట్‌ను యాక్సెస్ చేయవచ్చని చాలా మంది వినియోగదారులు నివేదించిన తర్వాత ఈ స్పష్టత వచ్చింది. అయితే, వారు చైనా ఆధారిత ప్లాట్‌ఫామ్‌లో వీడియోలను చూడటానికి లాగిన్ అవ్వలేకపోయారు. వీడియో-స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యాప్ యాప్ స్టోర్‌లలో అందుబాటులో లేదు.

# నీతా అంబానీ లైఫ్‌స్టైల్ గురించి మీకు తెలుసా? ఆమె ఫిట్‌నెస్ రహస్యాలు ఇవే



ఇటీవల ఒక కార్యక్రమంలో నీతా అంబానీ ఒక ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. దీనిలో మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వమని సందేశం ఇచ్చారు. 30 సంవత్సరాల వయస్సు తర్వాత మహిళలు ప్రతి దశాబ్దానికి మూడు నుండి ఎనిమిది శాతం..దేశంలోని అతిపెద్ద పారిశ్రామికవేత్త ముఖేష్ అంబానీ భార్య, రిలయన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ తన వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితం కారణంగా వార్తల్లో నిలుస్తున్నారు. కానీ ఆమెలో ఉన్న మరో ప్రత్యేక లక్షణం ఆమె ఫిట్‌నెస్. 60 ఏళ్లు దాటిన తర్వాత కూడా నీతా అంబానీ ఆరోగ్యంగా, ప్రకాశవంతంగా కనిపించడమే కాకుండా తన శక్తి, సానుకూల దృక్పథంతో లక్షలాది మంది మహిళలకు స్ఫూర్తినిస్తుంది.ఇది కూడా చదవండి: %ుతీఋటటఱఎ జష్ణుశ్రీశ్రీఋఅ =బశ్రీవ%: ఇక ట్రాఫిక్ రూల్స్ మరింత కఠినం.. చెల్లించని చలాన్‌లపై మరిన్ని ఛార్జీలు!ఆరోగ్యకరమైన జీవనశైలి యొక్క రహస్యం:క్యాన్సిల్ బటన్‌ను 2 సార్లు నొక్కితే ఏమవుతుందో తెలుసా?నీతా అంబానీకి నృత్యం, ఫిట్‌నెస్‌తో ఎప్పుడూ అనుబంధం ఉంది. ఆమె చిన్నప్పటి నుంచి భరతనాట్యం నేర్చుకుంది. నేటికీ దానిని ఆమె దినచర్యలో భాగంగా చేసుకుంటోంది. మీడియా నివేదికల ప్రకారం.. యోగా, నృత్యం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ఆమె ఆరోగ్యం, చర్మానికి అతిపెద్ద రహస్యాలు అని ఆమె నమ్ముతుంది. ఆమె తన కుమారుడు అనంత్ అంబానీని బరువు తగ్గడానికి ప్రేరేపించింది. ఈ సమయంలో ఆమె తన బరువులో 18 కిలోలు కూడా తగ్గింది.నీతా అంబానీ దినచర్య :నీతా అంబానీ రోజు తెల్లవారుజామున నిద్రలేవడంతో ప్రారంభమవుతుంది. ఆమె ఎక్కువసేపు మంచం మీద ఉండటం ఇష్టపడదు. నీతా అంబానీ ఉదయం లేచి ముందుగా 40 నిమిషాలు వ్యాయామం చేస్తారు. కొన్నిసార్లు యోగా, కొన్నిసార్లు కార్డియో, కొన్నిసార్లు ఈత, ఆమె ప్రతిరోజూ కొత్తగా ఏదైనా ప్రయత్నించడానికి ఇష్టపడతారట. నృత్యం ఆమె జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. అందుకే ఆమె బిజీ షెడ్యూల్ ఉన్నప్పటికీ ఆమె భరతనాట్యం కోసం సమయం కేటాయిస్తుంది. వ్యాయామం తర్వాత కూడా ఆమె ఆరోగ్యకరమైన అల్పాహారం తీసుకుంటారు. ఇందులో డ్రై ఫ్రూట్స్ ఆమ్లెట్ లేదా గుడ్డు, రసం లేదా గ్రీన్ టీ ఉంటాయి.ఇది కూడా చదవండి: మహిళలకు షాక్.. కొన్ని గంటల వ్యవధిలోనే భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలుఆరోగ్యంపై దృష్టి పెట్టండి:నీతా అంబానీ శాఖాహారురాలు, మాంసం, చేపలకు దూరంగా ఉంటారు. ఆమె ఆహారంలో ఎక్కువగా కాలానుగుణ కూరగాయలు, ఆకుపచ్చ కూరగాయలు, సూప్‌లు ఉంటాయి. ఆమె మధ్యాహ్న భోజనంలో తేలికపాటి ఆహారం తినడానికి ఇష్టపడతారనట. అలాగే సాయంత్రం పండ్లు తీసుకుంటారట. రోజంతా హైడ్రేటెడ్‌గా ఉండటానికి ఆమె ఎల్లప్పుడూ తనతో వాటర్ బాటిల్ ఉంచుకుంటారు. విందు కోసం నీతా, ముఖేష్ అంబానీ చాలా సరళమైన గుజరాతీ శైలి విందును ఇష్టపడతారు. ఇందులో ముఖ్యంగా పప్పు, రోటీ ఉంటాయి.భారీ వర్షాలు.. 10 జిల్లాల్లో పాఠశాలలు బంద్.. ఆ ప్రభుత్వం కీలక ఆదేశాలు!మహిళలకు నీతా అంబానీ సందేశం :ఇటీవల ఒక కార్యక్రమంలో నీతా అంబానీ ఒక ప్రత్యేక వీడియోను పంచుకున్నారు. దీనిలో మహిళలు తమ ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వమని సందేశం ఇచ్చారు. 30 సంవత్సరాల వయస్సు తర్వాత మహిళలు ప్రతి దశాబ్దానికి మూడు నుండి ఎనిమిది శాతం కండర ద్రవ్యరాశిని కోల్పోతారని, ఇది పెరుగుతున్న వయస్సుతో పాటు మరింత పెరుగుతుందని ఆమె చెప్పారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను విస్మరించకూడదని ఇదే కారణం. నీతా అంబానీ కూడా ఇది వయస్సుతో పోరాడటం కాదు, దానిని స్వీకరించడం అని చెబుతున్నారు. నేను 61 సంవత్సరాల వయస్సులో కూడా దీన్ని చేయగలిగితే, మీరు కూడా దీన్ని చేయగలరు అని అంటున్నారు.ఇది కూడా చదవండి: వాహనదారులకు గుడ్‌న్యూస్.. ఆ రాష్ట్రంలో ట్రాఫిక్ చలాన్ మొత్తంలో 75 శాతం మాఫీవ్యాయామాలు, మానసిక ప్రశాంతత :వ్యాయామం శరీరాన్ని ఫిట్‌గా ఉంచుకోవడమే కాకుండా మానసిక ఆరోగ్యానికి కూడా ముఖ్యమని నీతా అంబానీ అభిప్రాయపడ్డారు. వ్యాయామం ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది. ఇది ఒత్తిడిని తగ్గిస్తుంది. అలాగే రోజంతా సానుకూల శక్తిని ఇస్తుంది. ఇది బరువులు ఎత్తడం గురించి మాత్రమే కాదు, పిల్లలు, మనవరాళ్లతో చురుకుగా ఉండటానికి శక్తిని కాపాడుకోవాల్సిన అవసరం కూడా ఉందని ఆమె చెబుతున్నారు.

# ఇక ట్రాఫిక్ రూల్స్ మరింత కఠినం.. చెల్లించని చలాన్‌లపై మరిన్ని ఛార్జీలు!

ఆ రాష్ట్ర ప్రభుత్వం పౌరుల సౌలభ్యం కోసం ఈ-చలాన్ వ్యవస్థను ప్రారంభించింది. దీని సహాయంతో వాహన యజమానులు ఇంట్లో కూర్చొని చలాన్ చెల్లించవచ్చు. వారు ఏ కార్యాలయాన్ని సందర్శించాల్సిన అవసరం లేదు. దీని కోసం మీరు రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్..ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ఇప్పుడు చెల్లించాల్సిన చలాన్లపై భారీ జరిమానాలు విధించడానికి సన్నాహాలు చేస్తోంది. దీని కోసం శాఖ 1 నెల కాలపరిమితిని నిర్ణయించింది. ఆ శాఖ అధికారి ప్రకారం.. ఆగస్టు 10 నుండి చలాన్ వసూలు చేసే కొత్త విధానం అమలులోకి వచ్చింది.ఇది కూడా చదవండి: %+శీశ్రీస ౹ాతీఱఎవ%: మహిళలకు షాక్.. కొన్ని గంటల వ్యవధిలోనే భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలుట్రాఫిక్ చలాన్ కొత్త నియమం: క్యాన్సిల్ బటన్‌ను 2 సార్లు నొక్కితే ఏమవుతుందో తెలుసా?ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ట్రాఫిక్ నిబంధనల విషయంలో మరింత కఠినంగా వ్యవహరిస్తున్నట్లు కనిపిస్తోంది. మీరు ఉత్తరప్రదేశ్‌లో ఉండి వాహనం నడుపుతున్నప్పుడు చలాన్ జారీ చేస్తే వెంటనే దానిని చెల్లించాలి. ఎందుకంటే ఉత్తరప్రదేశ్ రవాణా శాఖ ఇప్పుడు చెల్లించాల్సిన చలాన్లపై భారీ జరిమానా విధించడానికి సిద్ధమవుతోంది. దీని కోసం శాఖ 1 నెల కాలపరిమితిని నిర్ణయించింది.అంటే, యుపిలో జారీ చేసిన ఒక నెలలోపు చలాన్‌ను చెల్లించడం తప్పనిసరి. లేకుంటే ఆ తర్వాత ఆలస్య రుసుము విధించే నిబంధన ఉంది. ఈ నియమాన్ని పాటించడంలో ఆలస్యం చేయవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఈ కొత్త నియమం ఇప్పుడు అమలు చేస్తోంది. మీ వాహనం చలాన్‌లను సకాలంలో చెల్లించుకోవడం చాలా ముఖ్యం. ఇలాంటి నిబంధనలు రానున్న రోజులలో అన్ని రాష్ట్రాలలో కూడా అమలు అయ్యే విధంగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలుస్తోంది. ఆగస్టు 10 నుండి కొత్త చలాన్ రికవరీ విధానం అమలులోకి వచ్చిందని రవాణా కమిషనర్ బ్రజేష్ నారాయణ్ సింగ్ తెలిపారు. ఈ ఆలస్య రుసుము చలాన్ మొత్తంలో 5 నుండి 10 శాతం వరకు ఉంటుంది. అంటే రూ. 1,000 చలాన్ జారీ చేస్తే దానిపై రూ. 50 నుండి రూ. 100 వరకు ఆలస్యంగా జరిమానా విధించవచ్చు.ఇది కూడా చదవండి: %ుతీఋటటఱఎ జష్ణుశ్రీశ్రీఋఅ%: వాహనదారులకు గుడ్‌న్యూస్.. ఆ రాష్ట్రంలో ట్రాఫిక్ చలాన్ మొత్తంలో 75 శాతం మాఫీడిపార్ట్‌మెంట్ ప్రకారం.. ఇప్పుడు వాట్సాప్ చాట్‌బాట్ (8005441222) ద్వారా వాహన యజమానుల మొబైల్‌కు నేరుగా ఈ-చలాన్ నోటీసు పంపుతున్నారు ఆ రాష్ట్ర ట్రాఫిక్ పోలీసులు. మొదటి దశలో జనవరి 2024 నుండి జూలై 2025 వరకు ఉన్న చలాన్‌ల గురించి సమాచారం పంపిస్తారని డిపార్ట్‌మెంట్ చెబుతోంది. దీని తర్వాత రెండవ దశలో 2022, 2023 సంవత్సరాల పెండింగ్ చలాన్‌ల గురించి సమాచారం కూడా అందుతుంది. దీనితో పాటు వాహన యజమానులు చాట్‌బాట్ ద్వారా తమ చలాన్‌ను తనిఖీ చేయవచ్చు.ఇది కూడా చదవండి: %×అషిశీఎవ ఋఇ చీశేఱఎవ%: ఇదేందిరా నాయనా.. ఈ ఖాతాలో డబ్బులు డిపాజిట్ చేసినా ఆదాయపు పన్ను శాఖ నోటీసు!మీరు చలాన్ ఎలా చెల్లించగలరు?ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం పౌరుల సౌలభ్యం కోసం ఈ-చలాన్ వ్యవస్థను ప్రారంభించింది. దీని సహాయంతో వాహన యజమానులు ఇంట్లో కూర్చొని చలాన్ చెల్లించవచ్చు. వారు ఏ కార్యాలయాన్ని సందర్శించాల్సిన అవసరం లేదు. దీని కోసం మీరు రవాణా శాఖ అధికారిక వెబ్‌సైట్ ని సందర్శించి మీ చలాన్‌ను తనిఖీ చేయవచ్చు. ఏదైనా చలాన్ జారీ అయితే ఉంటే, మీరు వెంటనే ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు.

ముందుగా వెబ్‌సైట్‌కి వెళ్లండి.
'చెక్ చలాన్ స్టేటస్' పై క్లిక్ చేయండి. ఇక్కడ మీకు మూడు ఎంపికలు లభిస్తాయి.
చలాన్ నంబర్ ద్వారా వాహన నంబర్ ద్వారా, డ్రైవింగ్ లైసెన్స్ నంబర్ ద్వారా.
సరైన ఎంపికను ఎంచుకుని, అడిగిన సమాచారాన్ని నమోదు చేయండి.
మీ వాహనానికి సంబంధించిన అన్ని చలాన్లు స్క్రీన్‌పై కనిపిస్తాయి.
మీరు చెల్లించాలనుకుంటున్న చలాన్ ముందు ఉన్న "ఇప్పుడే చెల్లించండి" పై క్లిక్ చేయండి.
నెట్ బ్యాంకింగ్, డెబిట్/క్రెడిట్ కార్డ్ లేదా ద్వారా చెల్లించండి.

## బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్‌న్యూస్ ఈ రెండు ప్లాన్స్ వ్యాలిడిటీ పెంపు




భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు.. బిఎస్ఎన్ఎల్ తన రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును పెంచాలని నిర్ణయించింది. మదర్స్ డే సందర్భంగా ప్రభుత్వ టెలికాం కంపెనీ రెండు రీఛార్జ్ ప్లాన్ల చెల్లుబాటును 29 రోజులు పెంచింది. దీనితో పాటు, వినియోగదారులకు రూ.120 వరకు చౌకగా మూడు రీఛార్జ్ ప్లాన్లను అందిస్తున్నారు. భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్ నుండి ఈ సమాచారాన్ని అందించింది. బిఎస్ఎన్ఎల్ రూ.1999, రూ.1499 ప్రీపెయిడ్ ప్లాన్లలో ఎక్కువ చెల్లుబాటును ఇస్తామని హామీ ఇచ్చింది. మే 7వ తేదీ అంటే ఈరోజు నుండి మే 14వ తేదీ వరకు వెబ్‌సైట్ లేదా సెల్ఫ్ కేర్ యాప్ నుండి రీఛార్జ్ చేసుకుంటే, ఈ రెండు ప్రీపెయిడ్ ప్లాన్‌లలో మునుపటి కంటే ఎక్కువ వాలిడిటీని వినియోగదారులు పొందుతారు. మే 11వ తేదీ ఆదివారం మదర్స్ డే సందర్భంగా ఈ ఆఫర్ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించింది.

**రూ.1499 ప్లాన్:**

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ ఈ రీఛార్జ్ ప్లాన్ రూ.1,499కు వస్తుంది. ఈ ప్రీపెయిడ్ ప్లాన్‌లో వినియోగదారులకు 336 రోజుల చెల్లుబాటు లభిస్తుంది. అయితే, మదర్స్ డే ఆఫర్ కింద వినియోగదారులు ఈ ప్లాన్‌లో 365 రోజులు అంటే పూర్తి సంవత్సరం చెల్లుబాటును పొందుతారు. ఈ ప్లాన్‌లో అందుబాటులో ఉన్న ఆఫర్‌ల గురించి మాట్లాడుకుంటే, వినియోగదారులు అపరిమిత కాలింగ్, ఉచిత జాతీయ రోమింగ్ ప్రయోజనాన్ని పొందుతారు.

## భారత్ పాక్ ఉద్రిక్తతల నడుమ పసిడి రూటు ఎటువైపు గోల్డ్ రేటు పెరుగుతుందా తగ్గుతుందా



భారత్-పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్న నేపథ్యంలో, బంగారం ధరలపై ఈ భౌగోళిక-రాజకీయ సంక్షోభం ఎలాంటి ప్రభావం చూపుతుందనే చర్చ జోరుగా సాగుతోంది. ఇటీవలి రిపోర్టుల ప్రకారం, భారత సైన్యం పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రవాద కేంద్రాలపై క్షిపణి దాడులు జరిపింది, దీనికి ప్రతీకారంగా పాకిస్తాన్ సైన్యం కూడా స్పందించడంతో రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ పరిస్థితుల్లో బంగారం ధరలు పెరుగుతాయా, తగ్గుతాయా అనే విషయాలు తెలుసుకుందాం.. భారత్-పాకిస్తాన్ ఘర్షణలు బంగారం ధరలను పెంచే అవకాశం ఉందని అనేక రిపోర్టులు సూచిస్తున్నాయి. భారత్‌లో బంగారం ధరలు మే 7, 2025న 10 గ్రాములకు రూ. 1,00,750 (99.9% స్వచ్ఛత)కి చేరాయి, ఇది మునుపటి రోజు రూ. 99,750 నుండి రూ. 1,000 పెరుగుదలను సూచిస్తుంది. ఈ పెరుగుదలకు భౌగోళిక ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇండియా-పాక్ సైనిక చర్యలు, ప్రధాన కారణంగా చెప్పబడుతున్నాయి. భారత్, పాకిస్తాన్ రెండూ ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగదారులు, కాబట్టి ఈ దేశాల్లో అస్థిరత బంగారం డిమాండ్‌ను పెంచుతుంది. ఉదాహరణకు, 2002లో ఇండియా-పాక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో బంగారం ధరలు 27 నెలల గరిష్ట స్థాయికి చేరాయి. అలాగే, 2022లో రష్యా-ఉక్రెయిన్ యుద్ధం సమయంలో బంగారం ధరలు 8% పెరిగాయి. ఈ చారిత్రక ఉదాహరణలు యుద్ధ సమయాల్లో బంగారం ధరలు సాధారణంగా పెరుగుతాయని సూచిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో కూడా, ఈ ఘర్షణల కారణంగా బంగారం ధరలు మే 6, 2025న ఒక్క రోజులో 3.5% పెరిగి, ఔన్స్‌కు 2,450 డాలర్‌కి చేరాయి. ఈ పెరుగుదలకు ఇండియా-పాక్ ఘర్షణతో పాటు, అమెరికా-చైనా వాణిజ్య చర్చలు, రష్యా-ఉక్రెయిన్ సంఘర్షణ వంటి ఇతర భౌగోళిక సమస్యలు కూడా దోహదపడ్డాయి. భారత రూపాయి విలువ తగ్గడం కూడా బంగారం దిగుమతులను ఖరీదైనదిగా చేస్తుంది, దీనివల్ల దేశీయ ధరలు పెరుగుతాయని కొందరు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**బంగారం ధరలు తగ్గే చాన్స్ ఉందా?**

అయితే, కొన్ని రిపోర్టులు బంగారం ధరలు తగ్గే అవకాశం ఉందని సూచిస్తున్నాయి. మే 7, 2025న కొన్ని భారతీయ నగరాల్లో బంగారం ధరలు తగ్గాయి. ఉదాహరణకు, ముంబైలో 22-క్యారెట్ బంగారం 10 గ్రాములకు రూ. 90,750, 24-క్యారెట్ రూ. 99,000 వద్ద ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ గోల్డ్ ధరలు 1.8% తగ్గి, ఔన్స్‌కు 3,369.65 డాలర్ కి చేరాయి. ఈ తగ్గుదలకు అమెరికా-చైనా వాణిజ్య చర్చలు ఉద్రిక్తతలను తగ్గించడం, ఫెడరల్ రిజర్వ్ రేట్లను మార్చకపోవడం వంటి కారణాలు దోహదపడ్డాయి. ఒకవేళ ఇండియా-పాక్ ఘర్షణలు తగ్గి, రూపాయి విలువ బలపడితే, బంగారం దిగుమతులు చౌకగా మారి, దేశీయ ధరలు తగ్గవచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. అమెరికా డాలర్ బలపడటం కూడా బంగారం ధరలను తగ్గించే అంశం. డాలర్ బలంగా ఉన్నప్పుడు, ఇతర కరెన్సీలతో బంగారం కొనుగోలు ఖరీదైనదిగా మారుతుంది, దీనివల్ల డిమాండ్ తగ్గుతుంది. అలాగే, భారత్‌లో లాభాల స్వీకరణ (ప్రాఫిట్ బుకింగ్) కారణంగా కొన్ని ప్రాంతాల్లో ధరలు తగ్గాయి. ఒకవేళ ఈ ఘర్షణలు స్వల్పకాలికంగా ఉంటే, మార్కెట్ విశ్వాసం పెరిగి, బంగారం ధరలు తగ్గే అవకాశం ఉంది.

**భారత్-పాక్ ఘర్షణల ప్రభావం**

భారత్-పాకిస్తాన్ ఘర్షణలు కేవలం బంగారం ధరలపైనే కాక, ఆర్థిక వ్యవస్థలపై కూడా తీవ్ర ప్రభావం చూపుతాయి. భారత్‌లో రక్షణ బడ్జెట్ పెరగడం, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు ఆలస్యం కావడం వంటివి ఆర్థిక వృద్ధిని పరిమితం చేయవచ్చు. పాకిస్తాన్‌లో 22 బిలియన్ డాలర్ల బాహ్య రుణ ఒత్తిడి, రెమిటెన్స్‌లపై ఆధారపడటం వంటి సమస్యలు ఆర్థిక సంక్షోభాన్ని తీవ్రతరం చేయవచ్చు. ఈ ఆర్థిక అస్థిరత బంగారం డిమాండ్‌ను మరింత పెంచుతుంది, ఎందుకంటే ఈ రెండు దేశాలు బంగారం ఆధారిత సంస్కృతులను కలిగి ఉన్నాయి, పండుగలు, వివాహాల సమయంలో బంగారం కొనుగోళ్లు గణనీయంగా పెరుగుతాయి.

**నిపుణులు ఏమంటున్నారు..?**

కొందరు నిపుణులు ఈ ఘర్షణలు తీవ్రమైతే బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరవచ్చని అంచనా వేస్తున్నారు. ఉదాహరణకు, ఆసియా టైమ్స్ రిపోర్ట్ ప్రకారం, ఈ ఘర్షణలు మరింత తీవ్రమైతే బంగారం ధరలు పెరగవచ్చు. అయితే, కోటక్ సెక్యూరిటీస్ నిపుణురాలు కైనత్ చైన్‌వాలా, ఒకవేళ ఉద్రిక్తతలు తగ్గితే, రూపాయి బలపడి, దేశీయ బంగారం ధరలు అంతర్జాతీయ ధరలతో పోలిస్తే గణనీయంగా తగ్గవచ్చని అభిప్రాయపడ్డారు. అమెరికా ఫెడరల్ రిజర్వ్ రేట్లను తగ్గించే అవకాశం ఉంటే, బంగారం ధరలు మరింత ఆకర్షణీయంగా మారవచ్చని కొందరు విశ్లేషకులు సూచిస్తున్నారు

## సిందూరం అంటే ఏమిటి దీని ప్రత్యేకత ఏమిటి



వెర్మిలియన్ రెండు రకాలు, మొదటిది సహజమైనది. రెండవది కృత్రిమ వెర్మిలియన్. ఎండిన ఒంటె పండ్ల విత్తనాలను:బాగా ఎండబెట్టి, తరువాత రుబ్బుతారు. దీని తరువాత, పసుపు, సున్నం, పాదరసం కలిపి వెర్మిలియన్ తయారు చేస్తారు. ఇప్పుడు వెర్మిలియన్‌లో రసాయనాలను ఉపయోగించడం.. పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా భారతదేశం ఆపరేషన్ సిందూర్‌ను ప్రారంభించింది. భారతీయ సంస్కృతిలో సిందూరానికి ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. భారతీయ స్త్రీలలో సింధూరం అదృష్టానికి చిహ్నంగా పరిగణిస్తారు. దీనిని ఇంగ్లీషులో వెర్మిలియన్ అంటారు. దీనికి మతపరమైన ప్రాముఖ్యత కూడా ఉంది, కానీ వెర్మిలియన్ ఎలా తయారు చేస్తారు? దానిని ఎక్కడ పండిస్తారో మీకు తెలుసా? దాని గురించి తెలుసుకుందాం. ఈ వ్యాపారం బాగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల గురించి తెలుసుకుందాం.

**ఈ ప్రత్యేక చెట్టు విత్తనాల నుండి సింధూరం తయారీ:**

సింధూరం చెట్టు గింజల నుండి తయారవుతుంది. ఈ చెట్టును కుంకుమ చెట్టు లేదా ఒంటె చెట్టు అంటారు. ఇది ఒక ఔషధ మొక్క, దీని వృక్షశాస్త్ర నామం బిక్సా ఒరియానా. ఇది జామ చెట్టును పోలి ఉంటుంది. ఇది 20 నుండి 25 అడుగుల పొడవు ఉంటుంది. ఒక చెట్టు నుండి ఒకటిన్నర కిలోగ్రాముల వరకు వెర్మిలియన్ విత్తనాలు వస్తాయి. సాధారణంగా దీని విత్తనాలను రంగులు అంటే వర్ణద్రవ్యం తయారు చేయడానికి ఉపయోగిస్తారు. ప్రారంభ దశలో ఈ విత్తనం ఆకుపచ్చ రంగులో ఉంటుంది. తరువాత క్రమంగా ఎరుపు రంగులోకి మారుతుంది.

**వ్యవసాయం ఎక్కువగా ఎక్కడ ?**

వెర్మిలియన్ చెట్టును సూర్యకాంతి ఎక్కువగా ఉండే ప్రదేశంలో పెంచుతారు. భారతదేశంలో దీనిని ఎక్కువగా మహారాష్ట్ర, హిమాచల్ ప్రదేశ్‌లలో సాగు చేస్తారు. వెర్మిలియన్ మొక్కకు అనేక ఔషధ ప్రాముఖ్యత కూడా ఉంది. దీనిని సిందూరి అని కూడా అంటారు. సౌందర్య సాధనాలలో దీనిని లిప్‌స్టిక్, హెయిర్ డై, నెయిల్ పాలిష్, లిక్విడ్ వెర్మిలియన్ తయారీకి ఉపయోగిస్తారు. దీనితో పాటు దీని సహజ రంగును పెయింట్ల తయారీలో కూడా ఉపయోగిస్తారు. దీని మొక్కను విత్తనాలు, కోత నుండి పండిస్తారు. మీరు దానిని విత్తనాల నుండి పండిస్తే మీరు దానిని ఇంట్లో ఒక కుండ నేలలో నాటవచ్చు. సింధూరాన్ని ముందుగా తయారుచేసిన పెన్ను సహాయంతో కూడా అప్లై చేయవచ్చు.

## మళ్లీ షాకిచ్చిన బంగారం ఒక్కరోజులోనే భారీగా పెరిగిన ధరలు.. తులం ఎంత ఉందంటే



భారతీయులకు బంగారం అంటే ఎంతో ఆసక్తి ఉంటుందన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో పసిడి కొనుగోలు చేసేందుకు ముందుకు వస్తున్నారు. కానీ ఈ సమయంలోనే సామాన్యులకు షాకిస్తున్నాయి బంగారం ధరలు. కొన్ని రోజులుగా పరుగులు పెడుతూ ఊహించని విధంగా ధరలలో మార్పు చోటు చేసుకుంటుంది. బంగారం ధరలు మళ్లీ షాకిస్తున్నారు. గత నాలుగు రోజుల క్రితం నెమ్మదిగా తగ్గుతూ వచ్చిన పసిడి.. ఇప్పుడు ఊహించని విధంగా పెరిగింది. నిన్న ఒక్క గోల్డ్ రేట్స్ లో మార్పులు జరగ్గా.. ఈరోజు అంటే శుక్రవారం ఉదయం స్వల్పంగా పెరిగాయి. దేశీయ మార్కెట్లో శుక్రవారం ఉదయం 7 గంటల సమయానికి 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ. 99,610కు చేరింది. దీంతో అటు దేశంలోని పలు ప్రధాన నగరాల్లోనూ బంగారం ధరలలో మార్పులు చోటు చేసుకున్నాయి. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం వంటి ప్రాంతాల్లోనూ పసిడి ధరలు భారీగా పెరిగాయి. శుక్రవారం ఉదయం హైదరాబాద్?లో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610కు చేరింది. అలాగే విజయవాడ, విశాఖపట్నం, వరంగల్, నిజామాబాద్ వంటి ప్రాంతాల్లోనూ ఇవే ధరలు కొనసాగుతున్నాయి. ఇక దేశ రాజధాని ఢిల్లీలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.91,460 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది. అలాగే ముంబైలో 10 గ్రాముల 22 క్యారెట్ల గోల్డ్ రూ.91,310 చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,760కు చేరింది. ఇక బెంగుళూరులో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,310 ఉండగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల పసిడి ధర రూ.99,610 వద్ద కొనసాగుతుంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల 22 క్యారెట్ల పసిడి రూ.91,310కు చేరగా.. 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ.99,610కు చేరింది.

**వెండి ధరలు..**

హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.1,10,900

## ఆ విషయంలో జపాన్‌ను అధిగమించిన భారత్ ప్రపంచంలోనే నాలుగో స్థాన



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో.. భారతదేశం 2025 నాటికి జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి విడుదల చేసిన వరల్డ్ ఎకనామిక్ ఔట్‌లుక్ ఏప్రిల్ 2025లో ఈ సమాచారం విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం, భారతదేశ నామమాత్రపు 4187.017 బిలియన్లకు పెరుగుతుంది. మరోవైపు, జపాన్ జిడిపి 4186.431 బిలియన్లుగా అంచనా వేసింది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ. జిడిపి పరంగా భారతదేశం తరువాత అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రకారం, రాబోయే సంవత్సరాల్లో భారతదేశం జర్మనీని అధిగమించి ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని అంచనా. 2027 నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లను దాటుతుంది. ఆ సమయంలో భారతదేశ 5069.47 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. అదే సమయంలో 2028 లో భారతదేశ జిడిపి 5584.476 బిలియన్ డాలర్లుగా ఉంటుంది. ఆ సమయంలో జర్మనీ 5251.928 బిలియన్ డాలర్లుగా ఉంటుంది.

**భారతదేశ వృద్ధి రేటు ఎంతగా ఉంటుంది?**

అంచనాల ప్రకారం.. ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలైన అమెరికా, చైనా రాబోయే పదేళ్ల పాటు తమ స్థానాలను నిలుపుకునే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి 2025 నాటికి భారతదేశ వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. జనవరి ఔట్‌లుక్ నివేదిక దీనిని 6.5 శాతంగా అంచనా వేసింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాల వల్ల ఏర్పడిన అనిశ్చితి వృద్ధి రేటు తగ్గుదలకు కారణమని అంతర్జాతీయ ద్రవ్య నిధి నివేదిక పేర్కొంది. భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ. రాబోయే రెండేళ్లలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ 6 శాతం వృద్ధి రేటుతో వృద్ధి చెందే ఏకైక ఆర్థిక వ్యవస్థగా ఉంటుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపీనాథన్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 2025 ప్రపంచ ఆర్థిక ఔట్‌లుక్ ప్రపంచ వృద్ధి రేటును 2.8 శాతంగా అంచనా వేసిందని అన్నారు. ఇందులో 127 దేశాల వృద్ధి రేటు తగ్గుదల కూడా ఉంది. ఇది ప్రపంచ జిడిపిలో 86 శాతం. ఇదిలా ఉండగా, ఏప్రిల్ 22న జమ్మూ కాశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లాలోని పహల్గామ్‌లో ఉగ్రవాదులు దాడి చేశారు. భారతదేశం, పాకిస్తాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును ప్రభావితం చేసే అవకాశం ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి భారతదేశ జిడిపి వృద్ధి రేటును 6.2 శాతంగా అంచనా వేసింది. ప్రపంచ బ్యాంకు దీనిని 6.3 శాతంగా అంచనా వేసింది. ఆ తరువాత మూడీస్ కూడా భారత ఆర్థిక వ్యవస్థ వృద్ధి రేటును 6.3 శాతానికి సవరించింది. ప్రపంచ ఆర్థిక విధానాలకు సంబంధించిన అనిశ్చితి వినియోగదారులు, వాణిజ్యం, ఆర్థిక పరిణామాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. డోనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి

## ప్రపంచంలోని టాప్ 5 యూట్యూబ్ ఛానెల్స్ ఇవే! నంబర్ 1లో ఏదో తెలుసా

తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం.. 2005లో ప్రారంభించినప్పటి నుండి యూట్యూబ్ ప్రపంచవ్యాప్తంగా వినోదం, విద్య, సమాచారానికి అత్యంత ఇష్టపడే మాధ్యమంగా మారింది. మీరు నవ్వాలనుకున్నా, తాజా వార్తలు కావాలనుకున్నా లేదా కొత్తగా ఏదైనా నేర్చుకోవాలనుకున్నా, అన్ని రకాల కంటెంట్‌తో నిండి ఉంటుంది. కానీ కొన్ని ఛానెల్స్ వీక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుని, సబ్‌స్క్రైబర్ల పరంగా అగ్రస్థానానికి చేరుకున్నాయి. అలాంటి టాప్ 5 యూట్యూబర్‌ల గురించి తెలుసుకుందాం. ఇది నంబర్ 1: మిస్టర్ బీస్ట్ అని పిలువబడే జిమ్మీ డోనాల్డ్‌సన్ ప్రస్తుతం %శీబుబఎవ%లో అత్యధికంగా సభ్యత్వం పొందిన సృష్టికర్త. ఇది నంబర్ 1 స్థానంలో ఉంది. అతను తన %శీబుబఎవ% ఛానెల్‌ను 20 ఫిబ్రవరి 2012న ప్రారంభించాడు. అతని ఛానెల్‌లో 842 వీడియోలు ఉన్నాయి. అతని ఛానెల్‌కు 391 మిలియన్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నారు. మిస్టర్ బీస్ట్ తన అద్భుతమైన సవాళ్లు, మిలియన్ డాలర్ల బహుమతులు, అద్భుతమైన విన్యాసాలకు ప్రసిద్ధి చెందాడు. అతను 2017 లో 100,000 సార్లు లెక్కించిన తర్వాత సంచలనం సృష్టించాడు. అలాగే అప్పటి నుండి అతని వీడియోలు నిరంతరం వైరల్ అవుతున్నాయి. ఫోర్బ్స్ ప్రకారం.. అతని నికర విలువ దాదాపు 1 బిలియన్. టి-సిరీస్: రెండవ స్థానంలో భారతీయ సంగీత లేబుల్, చలనచిత్ర నిర్మాణ సంస్థ అయిన %ు%-సిరీస్ ఉంది. దీని ఛానెల్ బాలీవుడ్ పాటలు, సినిమా ట్రైలర్లు, మ్యూజిక్ వీడియోలతో నిండి ఉంది. ఈ ఛానెల్ హిందీ, పంజాబీ, ఇతర భాషలలోని పాటలతో భారతీయ, ప్రపంచ (ేఎ క్ష్ క్ ఎ ల న ు కలుపుతుంది. ఈ ఛానెల్ సబ్‌స్క్రైబర్ల సంఖ్యలో తర్వాత రెండవ స్థానంలో ఉంది. %ు%-సిరీస్ ఛానెల్‌లో దాదాపు 2200 వీడియోలు ఉన్నాయి. అదే సమయంలో ఈ




ఛానెల్‌కు 293 మిలియన్ల మంది సభ్యులు ఉన్నారు. కోకోమెలాన్: పిల్లలకు అత్యంత ప్రజాదరణ పొందిన ఛానెళ్లలో కోకోమెలాన్ ఒకటి. అతని ఛానెల్‌లో దాదాపు 1400 వీడియోలు ఉన్నాయి. ఈ ఛానెల్ 2006లో ప్రారంభించారు. దీని యానిమేటెడ్ నర్సరీ రైమ్స్, విద్యా పాటలు దీనిని మూడవ స్థానానికి తీసుకువచ్చాయి. రంగురంగుల గ్రాఫిక్స్, ఆకర్షణీయమైన బాణీలు, సరళమైన భాష పిల్లలను మళ్లీ మళ్లీ వచ్చేలా చేస్తాయి. దాని "బాత్ సాంగ్" వీడియో 5 బిలియన్లకు పైగా వీక్షించారు. సెట్ ఇండియా: సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ ఇండియా ఒక ప్రముఖ హిందీ వినోద ఛానల్. ఇది టీవీ షోలు, రియాలిటీ షోలు, డ్రామా సీరియల్స్ కు బాగా ప్రాచుర్యం పొందింది. ఈ ఛానెల్ భారతీయ టెలివిజన్ ప్రపంచంలో ఒక పెద్ద పేరు, 24/7 వినోదానికి ప్రసిద్ధి చెందింది. డయానా కిడ్స్ షో: కిడ్స్ డయానా షోలో చిన్న అమ్మాయి డయానా, ఆమె సోదరుడు రోమా సరదాగా, సృజనాత్మకంగా ఉండే వీడియోలలో కనిపిస్తారు. పిల్లల వినోదం కోసం రూపొందించిన ఈ ఛానెల్ అనేక భాషలలో అందుబాటులో ఉంది. ప్రపంచవ్యాప్తంగా పిల్లల మొదటి ఎంపికగా మారింది. యానిమేషన్, లైవ్ యాక్టింగ్, సంగీతం అద్భుతమైన కలయిక దీనిని ప్రత్యేకంగా చేస్తుంది.

## భారతదేశంలో రైళ్లకు వేర్వేరు పేర్లు ఎలా పెడతారో తెలుసా

రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు. భారతదేశానికి జీవనాడిగా పిలిచే భారతీయ రైల్వేలలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణిస్తారు. మీరు కూడా రైలులో ప్రయాణించేటప్పుడు, కొన్ని రైళ్లకు వేర్వేరు పేర్లు ఉండటం గమనించే ఉంటారు. ఈ రైళ్లకు పేర్లు ఎలా పెట్టారో తెలుసా? అంటే రైలు ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా పేరు పెడతారు. ఉదాహరణకు కోట-పాట్నా, చెన్నై-జైపూర్ ఎక్స్‌ప్రెస్ మొదలైనవి. అంతేకాకుండా, రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే ఆ రైలుకు దాని పేరు పెట్టారు.

**1 / 6**

రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు. బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు. రైలు పేరు అది ప్రారంభమయ్యే, ముగిసే స్టేషన్ ఆధారంగా ఉంటుంది. రైల్వే లైన్‌లోని ఏదైనా స్టేషన్ చాలా ప్రత్యేకమైనది లేదా మతపరమైన ప్రదేశం అయితే, ఆ రైలుకు దాని పేరు పెట్టారు. బనారస్ నుండి బయలుదేరే రైలుకు కాశీ విశ్వనాథ్ ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. అయితే వైశాలి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు బీహార్‌లోని వైశాలిలోని బౌద్ధ పవిత్ర స్థలం పేరు పెట్టారు. ఇది కాకుండా కొన్ని రైళ్లకు వారసత్వం, సంస్కృతి, కవితలు, పుస్తకాలు, నవలల పేర్లు కూడా పెట్టారు.



**2 / 6**

రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు



140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్: రాజధాని ఎక్స్‌ప్రెస్ ఢిల్లీ, ఇతర రాష్ట్ర రాజధానుల మధ్య నడుస్తుంది. అందుకే ఈ రైళ్లను రాజధాని ఎక్స్‌ప్రెస్‌లు అని పిలుస్తారు. రాజధాని ఎక్స్‌ప్రెస్ గరిష్టంగా గంటకు 140 కిలోమీటర్ల వేగంతో నడుస్తుంది. ఇది భారతదేశంలోని అత్యున్నత స్థాయి రైళ్లలో ఒకటిగా పరిగణిస్తారు.

**3 / 6**

శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది. శతాబ్ది ఎక్స్‌ప్రెస్: భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ 100వ జయంతి సందర్భంగా ప్రారంభించినందున ఈ రైలుకు శతాబ్ది ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. ఈ రైలు 400 నుండి 800 కిలోమీటర్ల పరిధిలో నడుస్తుంది.

**4 / 6**

దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది. దురంతో ఎక్స్‌ప్రెస్: బెంగాలీలో దురంతోను అన్‌స్టాపబుల్ అంటారు. ఈ కారణంగా ఈ రైలుకు దురంతో ఎక్స్‌ప్రెస్ అని పేరు పెట్టారు. దురంతో ఎక్స్‌ప్రెస్ దాని ప్రయాణంలో కొన్ని స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. అలాగే రైళ్లకు పవిత్ర స్థలాల పేర్లే కాకుండా నవలల పేర్లు కూడా పెడతారు. ఉదాహరణకు గొడాన్ ఎక్స్‌ప్రెస్, ఈ రైలుకు ప్రసిద్ధ హిందీ నవల గొడాన్ పేరు పెట్టారు. ఈ రైలు ముంబై, గోరఖ్‌పూర్ మధ్య నడుస్తుంది. ఇది 34 గంటల్లో మొత్తం 1729 కిలోమీటర్ల ప్రయాణాన్ని కవర్ చేస్తుంది. ఈ రైలు 22 స్టేషన్లలో ఆగుతుంది.

**5 / 6**

ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది. ఇది నాలుగున్నర గంటల్లో 281 కి.మీ. దూరాన్ని కవర్ చేస్తుంది. ఒక నవల పేరు మీద పెట్టబడిన మరో రైలు అరణ్యక్ ఎక్స్‌ప్రెస్. ఈ రైలుకు ప్రసిద్ధ బెంగాలీ నవల అరణ్యక్ పేరు పెట్టారు. ఇది పశ్చిమ బెంగాల్‌లోని షాలిమార్, భోజుదిహ్ జంక్షన్ మధ్య నడుస్తుంది.

## నక్కతోక తొక్కిన డ్రాగన్ కంట్రీ.. బయటపడ్డ వెయ్యి టన్నుల బంగారం కొండ.. లెక్కలు చూస్తే



చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది.చైనా నక్క తోకను గట్టిగా తొక్కేసినట్లుంది. లేకపోతే.. 1000 టన్నుల బంగారు ఖనిజం లభించడం అంటే మాటలా? చైనాలో మరో భారీ బంగారు గని బయటపడటం ఇప్పుడు అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారింది. చైనా హునాన్ ప్రావిన్స్‌లోని పింగ్జియాంగ్ కౌంటీలో ఈ భారీ బంగారు గని ఉన్నట్టు హునాన్ ప్రావిన్స్ జియోలాజికల్ బ్యూరో ప్రకటించింది. ఇప్పటికే ప్రపంచంలో అతిపెద్ద గోల్డ్?సరఫరాదారుగా ఉన్న చైనాకు మరో జాక్?పాట్ తగిలినట్లైంది. భూమి లోపల 2 కిలోమీటర్ల లోతులో దీన్ని గుర్తించారు. డ్రిల్?చేసిన అనేక రాళ్లను పరిశీలిస్తే బంగారం ఆనవాళ్లు ఉన్నట్లు తేలింది. ఒకే చోట 1000 టన్నులు ఉందని చెబుతున్నారు. పైగా.. ఈ బంగారం ప్యూర్ క్వాలిటీతో ఉంది అంటున్నారు. ఇందులో నిజం ఉండొచ్చు. ఎందుకంటే.. బంగారం మిగతా లోహాలతో కలవదు. విడిగానే ఉంటుంది. అది దాని ప్రత్యేక లక్షణం. అందువల్ల భూమిలో బంగారం దొరికితే, అది ప్యూర్ గానే ఉంటుంది. ఈ బంగారం విలువ రూ.7 లక్షల కోట్లుగా అంచనా వేశారు. ఇప్పటివరకు అతిపెద్ద బంగారు గని రికార్డు సౌత్?ఆఫ్రికాలోని 'సౌత్? డీప్? మైన్'? పేరు మీద ఉంది. ఈ గనిలో 930 టన్నుల బంగారు నిల్వలు ఉన్నాయి. చైనాలో గుర్తించిన మైన్?ఈ రికార్డును బద్దలుగొట్టింది. ఓ అంచనా ప్రకారం.. 3 కిలోమీటర్ల పరిధిలో ఈ బంగారం ఉందట. ఏ దేశానికైనా బంగారం అతిపెద్ద శక్తిగా పరిగణిస్తారు. ఒక దేశం ఎంత బంగారం కలిగి ఉంటే అంత శక్తివంతంగా ఉంటుంది. ఇప్పటికే చైనా- ప్రపంచంలోనే అతిపెద్ద బంగారం సరఫరాదారు. నిజంగా ఇక్కడ అంచనాలకు అనుగుణంగా బంగారం లభిస్తే.. ప్రపంచం గోల్డ్ మార్కెట్ డ్రాగన్ కంట్రీ శాసించడం ఖాయమని మార్కెట్ నిపుణుల అంచనా. ఈ బంగారు గని ఆ దేశ ఆర్థిక వృద్ధిని పెంచుతుందని అందరూ భావిస్తున్నారు. చైనాలో కనిపించిన ఈ బంగారాన్ని ఎప్పటి లోగా వెలికి తీస్తారో చెప్పలేదు. అయితే.. ఇది అంత ఈజీగా అయ్యే పని మాత్రం కాదు. 2 కిలోమీటర్ల లోతు నుంచి బంగారాన్ని పైకి తేవాలంటే.. సంవత్సరాలు పడుగుతోంది. పైగా భారీ ఖర్చు అవుతోంది.

## మీరు ఎవరికైనా చెక్కు ఇస్తున్నారా? ఈ తప్పులు అస్సలు చేయకండి.. కొత్త నిబంధనలు!

అన్ని బ్యాంకులకు ఒకే ప్రక్రియ అమలు చేస్తారు. అంటే చెక్ బౌన్స్ కేసు ఏ బ్యాంకుకు సంబంధించినదైనా, అదే విధంగా చర్య తీసుకుంటారు. ఒక వ్యక్తి చెక్కు వరుసగా మూడుసార్లు బౌన్స్ అయితే, బ్యాంకు ఆ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.. చెక్ బౌన్స్‌కు సంబంధించిన విషయాలను తీవ్రంగా పరిగణించి, ప్రభుత్వం నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ చట్టం, 1881లో పెద్ద మార్పులు చేసింది. ఇవి ఏప్రిల్ 1, 2025 నుండి అమల్లోకి వచ్చాయి. ఈ మార్పులు మోసాలను నిరోధించడం, చెల్లింపు వ్యవస్థను పారదర్శకంగా చేయడం, ఫిర్యాదులను త్వరగా పరిష్కరించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ మార్పులు, ప్రజలపై వాటి ప్రభావం గురించి తెలుసుకుందాం. కొత్త చట్టం ప్రకారం.. చెక్ బౌన్స్ కేసులలో దోషికి ఇప్పుడు మునుపటి కంటే కఠినంగా శిక్ష ఉంటుంది. చట్టంలోని సెక్షన్ 138 ప్రకారం.. చెక్కు బౌన్స్ అయితే, నిందితుడికి రెండేళ్ల వరకు జైలు శిక్ష, చెక్కు మొత్తానికి రెండింతలు జరిమానా విధించవచ్చు.




**ఏటీఎంలో బటన్ రెండు సార్లు నొక్కితే పిన్ దొంగతనాన్ని నివారించవచ్చా?**

డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఈ యాప్‌ను ఆన్‌లో ఉంచండి.. చలాన్ పడదు!

ఇలా చేస్తే మీ మొబైల్ వర్షంలో ఎంత తడిసినా ఎలాంటి సమస్య ఉండదు!

ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు..

బటన్ 2 సార్లు నొక్కితే %ూ×చీ% దొంగతనాన్ని నివారించవచ్చా

దీనితో పాటు కోర్టులో పెండింగ్‌లో ఉన్న చెక్ బౌన్స్ కేసుల విచారణ కూడా గతంలో కంటే వేగంగా జరుగుతుంది. ఇలాంటి కేసులను త్వరగా పరిష్కరించడానికి ప్రభుత్వం డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థను కూడా అమలు చేసింది. ఫాస్ట్ ట్రాక్ కోర్టులో కేసులను విచారించిన తర్వాత నిర్ణయాలు కూడా త్వరగా తీసుకుంటున్నారు. గతంలో చెక్కు బౌన్స్ అయిన నెలలోపు ఫిర్యాదుదారుడు ఫిర్యాదు చేయాల్సి ఉండేది. ఇప్పుడు దానిని మూడు నెలలకు పొడిగించారు. అంటే ఫిర్యాదుదారుడు తన పక్షాన్ని ప్రదర్శించడానికి ఎక్కువ సమయం లభిస్తుంది. దీనితో పాటు, ఇప్పుడు చెక్ బౌన్స్‌కు సంబంధించిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో చేయవచ్చు. అలాగే డిజిటల్ ఆధారాలు కూడా గుర్తిస్తారు. దీనివల్ల ఫిర్యాదు చేయడం సులభం అవుతుంది. అన్ని బ్యాంకులకు ఒకే ప్రక్రియ అమలు చేస్తారు. అంటే చెక్ బౌన్స్ కేసు ఏ బ్యాంకుకు సంబంధించినదైనా, అదే విధంగా చర్య తీసుకుంటారు. ఒక వ్యక్తి చెక్కు వరుసగా మూడుసార్లు బౌన్స్ అయితే, బ్యాంకు ఆ ఖాతాను కూడా స్తంభింపజేయవచ్చు.

**ఇలా మిమ్మల్ని మీరు కాపాడుకోండి:**

చెక్ బౌన్స్ కాకుండా ఉండటానికి మీ ఖాతాలో తగినంత బ్యాలెన్స్ ఉంచుకోండి.

చెక్కుపై తేదీ, గ్రహీత పేరును సరిగ్గా పూరించండి.

మంచి నాణ్యత పెన్నును ఉపయోగించండి.

మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌లను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండండి.

## రూ.5 లక్షలు జీతం ఉన్న ఈ భారతీయ యువతకు ఏడాదిలోపే రూ. 45 లక్షల వేతనంతో ఆఫర్



దేవేష్ పోస్ట్‌కి చాలా స్పందనలు వచ్చాయి. వాస్తవానికి ఇదంతా అసాధ్యం. ఆయన చెబుతున్నది కట్టుకథ అని చాలా మంది కామెంట్లు చేస్తున్నారు. దీని తరువాత దేవేష్ వరుస పోస్ట్‌లను పోస్ట్ చేశాడు. యువ ఉద్యోగార్థులకు కొన్ని సలహాలు ఇచ్చాడు. 'సలహా ఇచ్చేంత అనుభవం నాకు సాధారణంగా ఉద్యోగుల జీతాలు రెట్టింపు కావడానికి ఏడు నుంచి ఎనిమిది సంవత్సరాలు పడుతుంది. అయితే, ఢిల్లీకి చెందిన ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఒకే సంవత్సరంలో దాదాపు ఎనిమిది రెట్లు ఎక్కువ జీతం వచ్చే ఉద్యోగాన్ని పొందాడు. దీని గురించి ఆయన లో పోస్ట్ చేశారు. అది ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ పోస్ట్ ప్రకారం.. అతను ప్రస్తుతం సంవత్సరానికి రూ. 5.5 లక్షల జీతం సంపాదిస్తున్నాడు. కానీ ఇప్పుడు అతనికి రూ. 45 లక్షల జీతంతో ఉద్యోగ ఆఫర్ వచ్చింది. ఆ వ్యక్తి పేరే దేవేష్. జీతం కంటే పనిపై ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సలహా ఇస్తున్నాడు. "నేను ఒక సంవత్సరం క్రితం లో రూ. 5.5 లక్షల తో పూర్తికాల కెరీర్‌ను ప్రారంభించాను." ఇప్పుడు, ఒక సంవత్సరం లోపు నాకు నుండి రూ. 45 లక్షల విలువైన ఉద్యోగ ఆఫర్ వచ్చింది. "నాలాంటి మధ్యతరగతి వ్యక్తికి ఇది ఇప్పటికీ ఒక కల లాంటిది" అని దేవేష్ తన పోస్ట్‌లో రాశారు.

**డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఈ యాప్‌ను ఆన్‌లో ఉంచండి.. చలాన్ పడదు!**

ఇలా చేస్తే మీ మొబైల్ వర్షంలో ఎంత తడిసినా ఎలాంటి సమస్య ఉండదు!

ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు..

బటన్ 2 సార్లు నొక్కితే దొంగతనాన్ని నివారించవచ్చా

దేవేష్ పోస్ట్‌కి చాలా స్పందనలు వచ్చాయి. వాస్తవానికి ఇదంతా అసాధ్యం. ఆయన చెబుతున్నది కట్టుకథ అని చాలా మంది కామెంట్లు చేస్తున్నారు. దీని తరువాత దేవేష్ వరుస పోస్ట్‌లను పోస్ట్ చేశాడు. యువ ఉద్యోగార్థులకు కొన్ని సలహాలు ఇచ్చాడు. 'సలహా ఇచ్చేంత అనుభవం నాకు లేకపోయినా, ఒక విషయం చెప్పాలనుకుంటున్నాను.' మీ కెరీర్ ప్రారంభంలో డబ్బు కంటే పనికి ప్రాధాన్యత ఇవ్వండి. మీకు మంచి ప్యాకేజీ జాబ్ ఆఫర్ రాకపోయినా, తక్కువ జీతం వచ్చే ఉద్యోగం చేయండి. ఆపై పెద్ద ఎత్తుకు ఎదగండి.. మీరు ప్రొఫెషనల్ ప్రపంచంలోకి ప్రవేశించడం ముఖ్యం" అని దేవేష్ అన్నారు. "ఐదు నుండి ఆరు లక్షల రూపాయల ప్యాకేజీ పొందుతున్న వ్యక్తి 45 లక్షల రూపాయల జీతం ప్యాకేజీకి ఎలా వచ్చిందని చాలామంది ఆశ్చర్యపోతున్నారు." ప్రముఖ కంపెనీలలో బేసిక్ సాలరీ, ముందుగానే నిర్ణయించబడతాయి. ఆ కంపెనీలు మీ మునుపటి జీతంతో మీ వేతనాన్ని నిర్ణయించవు. అందరికీ ఒకే జీతం ఉంటుంది అని దేవేష్ వివరించాడు. దేవేష్ తన పోస్ట్‌లో పైన పేర్కొన్న అనేది మొదలైన టెక్నాలజీ కంపెనీలను సూచిస్తుంది.

## ఎస్ఐపీ ఇన్వెస్టర్లకు శుభవార్త.. ఈ టిప్స్‌తో ఆపద వేళ ఆర్థిక భరోసా

ప్రస్తుత రోజుల్లో పెరిగిన ఆర్థిక అక్షరాస్యత నేపథ్యంలో పెట్టుబడిదారుల ఆలోచనా విధానాలు కూడా మారుతున్నాయి. గతంలో స్థిర ఆదాయ పథకాలైన చిన్న మొత్తాల పొదుపు పథకాల్లో పెట్టుబడి పెట్టేవారు. అయితే క్రమేపి సిస్టమేటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ వంటి పథకాల్లో పెట్టుబడికి ఆసక్తి చూపతున్నారు. అయితే ఇలాంటి పథకాల వల్ల రాబడి బాగానే ఉన్నా అత్యవసర సమయాల్లో నగదు లిక్విడిటీ అనేది సమస్య మారుతుంది. ఈ నేపథ్యంలో ఎస్ఐపీ పెట్టుబడిదారులు అత్యవసర నిధి ఎలా సమకూర్చుకోవాలో? ఓ సారి తెలుసుకుందాం సిస్టమాటిక్ ఇన్వెస్ట్మెంట్ ప్లాన్స్‌లో పెట్టుబడి పెడుతూనే అత్యవసర నిధిని పునర్నిర్మించడం అనేది దీర్ఘకాలిక ఆర్థిక భరోసాకు చాలా అవసరమని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేస్తే ఊహించని ఖర్చుల వల్ల మీ పొదుపు ప్రయాణం ఆగకుండా ఉంటుందని చెబుతున్నారు. కొన్ని ఆలోచనాత్మక సర్దుబాట్లతో మీ పెట్టుబడి లక్ష్యాలను విచ్ఛిన్నం కాకుండా జాగ్రత్త పడవచ్చని చెబుతున్నారు. నెలకు రూ. 80,000 సంపాదించే పెట్టుబడిదారు%ఎఱ% నెలవారీ జీవన వ్యయాల కోసం రూ.60,000 కేటాయించి, రూ. 20,000 ఎస్ఐపీలో పెట్టుబడులకు వెళుతుంది. అయితే అనుకోని సందర్భంలో అవసరం వచ్చినప్పుడు కచ్చితంగా రూ.60 వేల నుంచే పొదుపు చేయాలని కానీ ఎస్ఐపీ పెట్టుబడిని విచ్ఛిన్నం చేయకూడదని చెబుతున్నారు. అలాగే రోజువారీ ఖర్చుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఎస్ఐపీ పెట్టుబడిదారులు ఖర్చుల విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో? చూద్దాం.

### ఖర్చుల నివారణ

మీ నెలవారీ రూ.60,000 ఖర్చుల్లో మళ్లీ ఎంత పొదుపు చేస్తామో? అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని నిపుణులు చెబుతున్నారు. భోజనం, వినోదం, ప్రీమియం సభ్యత్వాలు లేదా బ్రాండెడ్ కొనుగోళ్లకు నెలకు రూ.5,000 రూ.10,000 వరకు ఖర్చు పెడతారని వీటి తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఈ సొమ్మును మీ అత్యవసర కార్పస్ వైపు పెట్టుబడి పెట్టాలని




సూచిస్తున్నారు.

### బోనస్‌లుజి

ఏదైనా వార్షిక బోనస్, బహుమతి డబ్బు, క్యాష్ బ్యాక్ లేదా సైడ్ గిగ్ల నుండి వచ్చే ఆదాయం నేరుగా అత్యవసర నిధిగా ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇలాంటి రాబడి అప్పుడప్పుడు ఉంటుంది కాబట్టి వాటిని జీవనశైలి మెరుగుదలలకు ఖర్చు చేయకూడదని స్పష్టం చేస్తున్నారు.

### నెలకు రూ. 10వేలతో రూ. 1.6 కోట్ల సంపద.. ఇదెలా సాధ్యం?

పసిడి ప్రియులకు గుడ్‌న్యూస్.. మళ్లీ తగ్గిన బంగారం ధర..తులం ఎంతంటే

కేవలం రూ.49కే అన్‌లిమిటెడ్ ఇంటర్నెట్.. ఈ చౌక ప్లాన్స్

ఆధార్ బయోమెట్రిక్ వివరాలను ఎలా లాక్ చేయాలి?.. సింపుల్ స్టెప్స్!

### తాత్కాలిక ఎస్:పీ తగ్గింపు (హైబ్రిడ్ వ్యూహం)

ఖర్చులను తగ్గించడం కుదరని పక్షంలో మూడు నెలల పాటు ఎస్ఐపీల్లో విరాళాలలో తాత్కాలికంగా రూ. 5,000 తగ్గింపును పరిగణించండి. ఖర్చు పొదుపులో రూ. 10,000తో కలిపి, ఇది మీ అత్యవసర నిధికి నెలకు రూ. 15,000 కేటాయించడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ నిధి ప్రాథమిక స్థాయికి (రూ. 30,000-రూ. 40,000) చేరుకున్న తర్వాత మీరు మీ పూర్తి ఎస్ఐపీ విరాళాలను తిరిగి ప్రారంభించవచ్చు. క్లిష్ట సమయాల్లో ఎస్ఐపీలను పాజ్ చేయడం వల్ల నష్టాలు తగ్గుతాయనే నమ్మకం ఒక "కల్పితకథ" అని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

## టాటా కెమికల్స్‌కు చంద్రశేఖరన్ రాజీనామా.. కారణం ఏంటో తెలుసా?




టాటా కెమికల్స్ బోర్డు నుంచి వైదొలగుతున్న ఎన్ చంద్రశేఖరన్ అనేక విషయాల్లో చరిత్ర సృష్టించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా ఆయన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. టాటా కుటుంబం వెలుపలి వ్యక్తి టాటా సన్స్ చైర్మన్ కావడం ఇదే తొలిసారి. టాటా సన్స్ అనేది టాటా గ్రూప్ నియంత్రణ సంస్థ టాటా సన్స్ చైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ టాటా కెమికల్స్ బోర్డు డైరెక్టర్, ఛైర్మన్ పదవి నుంచి వైదొలిగారు. ఆయన మే 29న ఆ పదవి నుంచి వైదొలగనున్నారు. తన ఇతర బాధ్యతలను పేర్కొంటూ చంద్రశేఖరన్ టాటా కెమికల్స్‌లో ఉన్నత పదవికి రాజీనామా చేశారు. కంపెనీ డైరెక్టర్ల బోర్డు ఆయన రాజీనామాను ధృవీకరించింది. "నా ప్రస్తుత, భవిష్యత్తు బాధ్యతలను దృష్టిలో ఉంచుకుని బోర్డు నుండి వైదొలగాలని నిర్ణయించుకున్నాను." టాటా కెమికల్స్ బోర్డు ఛైర్మన్‌గా నియమితుడవడం నా అదృష్టం. "నా పదవీకాలంలో నాకు లభించిన మద్దతు, భాగస్వామ్యానికి నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను" అని ఎన్ చంద్రశేఖరన్ బోర్డుకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

**ఏటీఎంలో బటన్ రెండు సార్లు నొక్కితే పిన్ దొంగతనాన్ని నివారించవచ్చా?**

**టాటా కెమికల్స్ కొత్త ఛైర్మన్‌గా ఎస్ పద్మనాభన్:**

ఎన్ చంద్రశేఖరన్ రాజీనామా చేయడంతో టాటా కెమికల్స్ కొత్త ఛైర్మన్‌గా ఎస్ పద్మనాభన్ నియమితులయ్యారు. మే 29 చంద్రశేఖరన్ చివరి పని దినం. మే 30 నుండి కొత్త ఛైర్మన్‌గా ఎస్. పద్మనాభన్ బాధ్యతలు స్వీకరిస్తారు. ప్రస్తుతం టాటా కెమికల్స్ డైరెక్టర్ల బోర్డు సభ్యుడిగా ఉన్న ఎస్. పద్మనాభన్ మే 30న బోర్డు ఛైర్మన్ అవుతారు. ఆయన టాటా కెమికల్స్ చైర్మన్ అవుతారు. మే 28 నుండి అమల్లోకి వచ్చేలా మోదన్ సాహా నియామకాన్ని కంపెనీ ఆమోదించింది. టాటా కెమికల్స్ బోర్డు నుంచి వైదొలగుతున్న ఎన్ చంద్రశేఖరన్ అనేక విషయాల్లో చరిత్ర సృష్టించారు. టాటా సన్స్ ఛైర్మన్‌గా ఆయన కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. టాటా కుటుంబం వెలుపలి వ్యక్తి టాటా సన్స్ చైర్మన్ కావడం ఇదే తొలిసారి. టాటా సన్స్ అనేది టాటా గ్రూప్ నియంత్రణ సంస్థ. ఇది చాలా విస్తృతమైన వ్యాపారాలను కలిగి ఉంది. దీని అర్థం ఎన్ చంద్రశేఖరన్ మొత్తం టాటా గ్రూప్ కంపెనీలను నిర్వహించే స్థితిలో ఉన్నాడు. ఆయన 2017 నుండి ఆ ముఖ్యమైన పదవిలో ఉండటం నిజంగా గొప్ప విషయం.

## ఇందులో ఒకేసారి ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.22 లక్షలు.. అద్భుతమైన ప్రభుత్వ స్కీమ్!



దేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా కనీసం రూ.1,000 డిపాజిట్ చేయడం ద్వారా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం కాల వ్యవధి 5 ??సంవత్సరాలు. రేటు సవరణ కోసం ప్రతి త్రైమాసికంలో సమీక్షించబడే ఈ పొదుపు పథకం. ప్రస్తుతం సంవత్సరానికి.. గత 8-10 నెలలుగా స్టాక్ మార్కెట్ ఒడిదుడుకుల్లో ఉంది. ఈ కారణంగా చాలా మంది స్టాక్ మార్కెట్లో డబ్బు పెట్టుబడి పెట్టడానికి దూరంగా ఉన్నారు. వారి డబ్బు 100 శాతం సురక్షితంగా ఉన్న ప్రదేశాల కోసం చూస్తున్నారు. మీకు ప్రభుత్వం అటువంటి జాతీయ పొదుపు ధృవీకరణ పత్రం గురించి తెలుసుకుందాం. దీనిలో మీరు కొన్ని లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టవచ్చు. అలాగే 5 సంవత్సరాలలో రూ. 22 లక్షల నిధిని సేకరించవచ్చు. దేశంలోని ఏ పోస్టాఫీసులోనైనా కనీసం రూ.1,000 డిపాజిట్ చేయడం ద్వారా ఖాతాను తెరవవచ్చు. ఈ పథకం కాల వ్యవధి 5 ??సంవత్సరాలు. రేటు సవరణ కోసం ప్రతి త్రైమాసికంలో సమీక్షించబడే ఈ పొదుపు పథకం. ప్రస్తుతం సంవత్సరానికి 7.7% రేటుతో వడ్డీని అందిస్తోంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80% కింద రావడంతో డిపాజిటర్లకు పన్ను ప్రయోజనాలు కూడా లభిస్తాయి. పథకంలో పెట్టుబడికి గరిష్ట పరిమితి లేదు. కానీ పాత పన్ను విధానం ప్రకారం.. రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడిపై మాత్రమే పన్ను ప్రయోజనం లభిస్తుంది. అయితే %చీూజ% నుండి వచ్చే వడ్డీపై "ఇతర వనరుల నుండి వచ్చే ఆదాయం" అనే శీర్షిక కింద పన్ను విధిస్తారు. మొత్తం మీద పథకం పెట్టుబడి, పన్ను ఆదా అనే ద్వంద్వ ప్రయోజనంతో వస్తుంది. ఇండియా పోస్ట్ ప్రకారం.. పథకం 5 సంవత్సరాల కాలానికి 7.7% వార్షిక చక్రవడ్డీని అందిస్తుంది. మీరు 5 సంవత్సరాల తర్వాత కూడా పెట్టుబడిని కొనసాగించాలనుకుంటే పోస్టాఫీసు ద్వారా మీకు కొత్త సర్టిఫికేట్ అందిస్తారు.

**మీరు లో ఎంత పెట్టుబడి పెట్టవచ్చు?**

మీరు పథకంలో రూ. 100, రూ. 500, రూ. 1000, రూ. 5000, రూ. 10,000 లేదా అంతకంటే ఎక్కువ పెట్టుబడి పెట్టవచ్చు. ప్రభుత్వ పథకంలో డబ్బు పెట్టుబడి పెట్టడానికి ఎటువంటి పరిమితి లేదు. 5 సంవత్సరాలలో రూ. 22 లక్షల నిధిని సృష్టించడం గురించి సమాచారం తెలుసుకుందాం.

ఈ విధంగా మీరు రూ. 22 లక్షల నిధిని సృష్టించవచ్చు:

పథకంలో ఒకేసారి రూ. 15 లక్షలు పెట్టుబడి పెట్టండి.

ఈ పథకంలో మీరు 7.7% చొప్పున వార్షిక చక్రవడ్డీని పొందుతారు.

పథకంలో మీరు 5 సంవత్సరాలు మాత్రమే డబ్బు డిపాజిట్ చేయాలి.

మెచ్యూరిటీ సమయంలో మీకు రూ. 21,73,551 లభిస్తుంది.

మీరు లో రూ.15 లక్షలు డిపాజిట్ చేస్తే, మీకు రూ.6,73,551 వడ్డీ లభిస్తుంది.

## రిస్క్ తగ్గించుకునేందుకు బ్యాంకుల ఎత్తుగడ.. రుణం కావాలంటే హామీ ఉండాల్సిందే..!




ప్రస్తుత రోజుల్లో పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవడం అనేది సర్వసాధారణ విషయంగా మారింది. ఈ నేపథ్యంలో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు వివిధ రకాల లోన్లను వినియోగదారులకు అందిస్తూ ఉంటాయి. కొన్ని రకాల లోన్లు ఎలాంటి హామీ లేకుండా ఇవ్వడంతో బ్యాంకులు నష్టపోయే పరిస్థితి కూడా ఉంది. కాబట్టి ఈ తరహా రిస్క్ తగ్గించుకునేందుకు బ్యాంకులు హామీ లేకుండా ఇచ్చే రుణాలను తగ్గిస్తున్నాయి. భారతీయ బ్యాంకులు అన్ సెక్యూర్డ్ క్రెడిట్‌కు గురికావడాన్ని తగ్గించుకుంటున్నందున షేర్లు, మ్యూచువల్ ఫండ్లు, బంగారం, ఫిక్స్ డిపాజిట్లు వంటి ఆర్థిక ఆస్తులపై సెక్యూర్డ్ రుణాలను అందించేందుకు మొగ్గు చూపుతున్నాయని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల వెల్లడైన బ్యాంకింగ్ రంగ డేటా ప్రకారం 2025 ఆర్థిక సంవత్సరంలో సెక్యూరిటీలపై రుణాలు 18 శాతం పెరిగాయి. బంగారు రుణాలు 103 శాతం పెరుగుదలతో రెట్టింపయ్యాయని పేర్కొన్నారు. ఈ పెరుగుదల పర్సనల్ లోన్స్ విషయంలో చాలా తక్కువగా ఉంది. పర్సనల్ లోన్స్ గతేడాది 20.7 శాతం నుంచి 2025 ఆర్థిక సంవత్సరంలో 7.9 శాతానికి తగ్గింది. ఈ సెక్యూర్డ్ రుణాలు తరచుగా ఓవర్ డ్రాఫ్ట్ సౌకర్యాలుగా పేర్కొంటూ ఉంటారు. అయితే ఈ రుణాలపై కూడా కొంత రిస్క్ ఉంటుంది. తాకట్టు పెట్టిన సెక్యూరిటీల విలువ మార్కెట్ అస్థిరతతో హెచ్చుతగ్గులకు లోనవుతుంది. అయితే తాకట్టు పెట్టిన ఆస్తి విలువ తగ్గితే రుణగ్రహీతలు అదనపు ఆస్తులను తాకట్టు పెట్టాల్సి ఉంటుంది. లేకపోతే అదనపు మొత్తాన్ని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. ఈ రెండు ఆప్షన్లు కుదరకపోతే జరిమానా వడ్డీ రేట్లను ఎదుర్కోవాలి. అయితే ఈ వడ్డీ ప్రామాణిక రేట్ల కంటే 3 శాతం పాయింట్లు ఎక్కువగా ఉంటుంది. భారతీయ రిజర్వ్ బ్యాంక్ లోన్-టు-వాల్యూను నియంత్రిస్తుంది (ఎల్టివి) అటువంటి రుణాలకు నిష్పత్తిగా పేర్కొంటారు. డీమ్యాట్ రూపంలో ఉన్న ఈక్విటీలు, ఈక్విటీ-ఆధారిత మ్యూచువల్ ఫండ్లకు పరిమితి 75 శాతంగా ఉంటుంది. భౌతిక రూపంలో ఉన్న షేర్లకు ఇది 50 శాతానికి తగ్గుతుంది.